

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 01-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 165 రూ॥ 6.00






# కొడంగల్ అభివృద్ధికి తిరుపతిరెడ్డి కృషి

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


















- కుటుంబంలో ఒకరిగా ప్రజలకు అందుబాటులో
- నియోజవర్గంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ
- 225 ఎకరాల్లో విద్యాసంస్థల సముదాయం నిర్మాణం
- కొడంగల్‌లో 430 పడకల అత్యాధునిక ఆసుపత్రి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

- పలు సేవాకార్యక్రమాల నిర్వహణ
- స్కూలు భవనాలకు సొంత స్థలం వితరణ
- అంగన్ వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- చట్టం పట్ల గౌరవాన్ని చాటుకున్న నేత
- రేవంత్ రాజకీయ ఎదుగుదలకు వెన్నంటి మద్దతు






- రూ.110 కోట్లతో 'పేదల తిరుపతి' అభివృద్ధి
- మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనలో బిజీగా ఉండటం వల్ల, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ బాధ్యతలను మరియు ప్రజల స మస్యలను తిరుపతి రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కలిషి చేస్తున్నారు. ఆయన తమ కుటుంబం తరపున నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. స్థానికంగా బస్ డిపో ఏర్పాటుకు, పాఠశాలల భవనాల నిర్మాణానికి తమ సొంత స్థలాలను కొనుగోలు చేసి ఇవ్వడం లేదా విరాళంగా అందించడం చేశారు. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలను, అర్హులను ఆర్థికంగా ఆదుకున్నట్లు సీఎం స్వయంగా బహిరంగ సభల్లో పేర్కొన్నారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ వంటి క్షేత్రస్థాయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో చెరువుల పరిరక్షణలో భాగంగా 'హైడ్రా' సంస్థ మాదాపూర్‌లోని అమర్ సొసైటీలో ఉన్న ఆయన నివాసానికి నోటీసులు ఇచ్చినప్పుడు తిరుపతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. "చట్టం అందరికీ ఒకటే, ఒకవేళ నా ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా (బఫర్ జోన్‌లో) ఉందని తేలితే కూల్చివేతకు నాకెలాంటి అభ్యంతరం లేదు" అని ప్రకటించి చట్టం పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. రాజకీయాల్లో నేరుగా పెద్ద పదవులు ఆశించకుండా, వారు తమ కుటుంబ వ్యాపారాలను చూసుకుంటూనే, రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు, కాంగ్రెస్ పార్టీ విజయానికి వెన్నంటి ఉండి మద్ద తుగా నిలిచారు. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తూ, స్థానిక ప్రజలకు ఏ చిన్న అవసరం లేదా సమస్య వచ్చినా ఒక కుటుంబ సభ్యునిలా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారు. నియోజక వర్గంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, మౌలిక వసతుల కల్పన వంటి పలు అభివఅద్ధి కార్యక్రమాలను మరియు శంకుస్థాపనలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ఇండ్ల పంపిణీ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గంటూ లబ్ధిదారులకు సాయం త్వరగా అందేలా చూస్తున్నారు. "ఏ టైంలోనైనా కొడంగల్ కార్యకర్తలకు నేను అండగా ఉంటా" అంటూ స్థానిక రాజకీయ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం బహిరంగ సభల్లో మాట్లాడుతూ... తాను రాష్ట్ర పనుల్లో బిజీగా ఉన్నప్పుడు, తన సోదరుడు నియోజకవర్గ ప్రజల బాధ్యతలను చూసుకుంటూ అండగా నిలవడాన్ని సమర్థించడం గమనార్హం. కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా అనుముల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మరియు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతఅత్వంలో కొడంగల్ ప్రాంతాన్ని ఒక మోడల్ నియోజకవర్గం గా మార్చేందుకు విద్యా, వైద్య రంగాలలో భారీ అభివృద్ధి పనులు మరియు సేవా కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

కొడంగల్‌ను రాష్ట్రంలోనే ఒక ప్రధాన విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు దాదాపు 225 ఎకరాల విస్తీర్ణంలో విద్యా సంస్థల సముదాయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందించేందుకు కొడంగల్‌లో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నెలకొల్పారు. నియోజకవర్గ యువతకు ఉన్నత చదువులను చేరువ చేయడానికి ఇంజనీరింగ్, అగ్రికల్చర్ (వ్యవసాయ), నర్సింగ్, పారామెడికల్, పాలిటెక్నిక్ మరియు ఐటీఐ కళాశాలలను మంజూరు చేయించి నిర్మాణ పనులను వేగవంతం చేశారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి వసతులతో కూడిన ఉచిత విద్యను అందించడానికి ఒక సమగ్ర నివాస పాఠశాల మరియు ఒక సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక పాఠశాలల భవనాల నిర్మాణానికి మరియు విద్యా వసతుల కల్పనకు గానూ అనుముల తిరుపతి రెడ్డి తమ సొంత కుటుంబ స్థలాలను విరాళంగా అందించారు. ఇటీవల మద్దూరు మున్సిపల్ కేంద్రంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాల పనులను కూడా వీరు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## వైద్య రంగంలో మౌలిక వసతుల పెంపు

వెనుకబడిన కొడంగల్ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వెళ్లే అవసరం లే కుండా స్థానికంగానే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కొ డంగల్‌లో అత్యాధునిక వసతులతో కూడిన430 పడకల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను వేగంగా జరిపిస్తున్నారు. గర్భిణీ స్త్రీలు మరియు శిశు వుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా 'మదర్ అండ్ చైల్డ్ హెల్త్' ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చారు. తిరుపతి రెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత వైద్య పరీక్షల శిబిరాలను ఏర్పాటు చేయిస్తూ, పేద ప్రజలకు మందులను ఉచితంగా పంపిణీ చే సేలా చొరవ తీసుకుంటున్నారు.

## నిర్దిష్ట సేవా కార్యక్రమాలు (కమ్యూనిటీ సర్వీస్)

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వ్యక్తిగతంగా కూడా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు కొడంగల్‌లో ఒక కేంద్రీకృత వంటశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చూస్తున్నా రు. కొడంగల్ ప్రాంత ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించడానికి బస్ డిపో ఏర్పాటు కోసంవీరు సొంతంగా స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికి బహుకరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అమెజాన్ వంటి గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విక్రయించే మార్కెటింగ్ పనులను మరియు మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉండి విజయవంతం చేస్తున్నారు. నియోజకవర్గంలోని పేద కుటుంబాల

12లో



నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY 2004-2026



గురువారం 01-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 165 రూ॥ 6.00



# Tirupati Reddy's efforts to support his brother and drive Kodangal's development






- Overseeing developm ent works in the constituency
- Construction of an educational institution complex spanning 225 acres
- A state-of-the-art 430-bed hospital in Kodangal
- Ensuring quality meals for students
- Developing the area with an inves tment of [1]110 crore














- Conducting various service activities
- Donating personal land for school buildings
- Distributing smartphones to Anganwadi teachers
- A leader demonstrating respect for the law
- Steadfast support for Revanth's political rise
- Accessible to the public, like a member of the family



- Establishing a multi-purpose industrial park
- Developing Kodangal into the 'Noida of Telangana'

**NetiDhathri , Hyderabad :**
As Chief Minister Revanth Reddy remains occupied with state-level development programs and administration, Tirupati Reddy oversees the affairs of the Kodangal constituency—represented by the CM—and addresses public grieva nces. He remains constantly accessible to the people of the constituency and strives to resolve local issues. On behalf of his family, he has undertaken numerous service initiatives within the constituency. He has facilitated the establishment of a local bus depot and the construction of school buildings by either purchasing land for these purposes or donating his own property. The Chief Minister himself has publicly acknowledged that Tirupati Reddy has provided financial assistance to many poor and deserving individuals in the constituency. He has also actively participated in grassroots service activities, such as distributing smartphones to local Anganwadi teachers. Tirupati Reddy respo nded positively when HYDRA—the agency responsible for lake conservation in Hyderabad—issued a notice regarding his residence in Madhapur's Amar Society. Demonstrating his respect for the law, he declared, "The law applies equally to everyone; if it is determined that my house violates regulations (by being in the buffer zone), I have no objection to its demolition." Without seeking high-ranking political positions for himself, he has focused on managing the family business while steadfastly supporting Revanth Reddy's political rise and the Congress party's success. Serving as the in-charge for the Kodangal constituency, he remains accessible to local residents at the grassroots level—much like a family member—whenever they face a need or a problem. He personally oversees various development initiatives and foundation-laying ceremonies in the constituency, such as road expansion and infrastructure creation. He actively participates in public welfare programs—including the distribution of Kalyana Lakshmi scheme cheques and housing units—ensuring that beneficiaries receive assistance promptly. By assuring Kodangal party workers that he stands by them at any time, he instills confidence and morale within the local political cadre. Notably, Chief Minister Revanth Reddy has publicly acknowledged and appreciated his brother's role in shouldering the responsibility for the constituency's people and providing support while he himself remains occupied with state-level duties. Under the supervision of Kodangal constituency in-charge Anumula Tirupati Reddy and the leadership of Chief Minister Anumula Revanth Reddy, extensive development works and service activities in the education and healthcare sectors are proceeding rapidly to transform the Kodangal region into a model constituency.



**Revolutionary Changes in the Education Sector**

An educational hub spanning approximately 225 acres is being established to transform Kodangal into a major educational center within the state. A Government Medical College has been set up in Kodangal to provide quality medical education to students from rural areas. To bring higher education opportu nities closer to the constituency's youth, colleges for Engineering, Agriculture, Nursing, Paramedical studies, Polytechnic, and ITI have been sanctioned, and their construction is being expedited. A comprehensive residential school and a Sainik School are being established to provide free, world-class education to underp rivileged students. Anumula Tirupati Reddy donated his family's land to facilitate the construction of local school buildings and the creation of educational infrastructure. He is also actively supervising the ongoing construction of Degree and residential school buildings in the Maddur municipal area.

**Enhancing Healthcare Infrastructure**

The goal is to provide free, corporate-standard medical care locally




నిష్పక్షపాత వార్తల నిలయం
# నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 01-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 165 రూ॥ 6.00


# ప్రభుత్వానికి 1200 కోట్ల నష్టం..

# బడా మిల్లర్లకు 600 కోట్ల లాభం!




- క్వింటాలు సన్నరకం వడ్లను 3500 కు అమ్ముకున్నారు.
- పొరుగు రాష్ట్రాల నుంచి క్వింటాలుకు 3500 పెట్టి దొడ్డుబియ్యం కొంటున్నారు.

## సన్నవడ్లు తీసుకున్నారు..దొడ్డు(కామన్) బియ్యం పెడుతున్నారు

- ప్రభుత్వ సలహాదారుడు ఏం చేస్తున్నట్లు!
- మిల్లర్లతో కలిసి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారా?

## సన్న వడ్లు అమ్ముకొని దొడ్డు బియ్యం ప్రభుత్వానికి ఇస్తున్నారు.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- తెలంగాణ రైతులు ఇచ్చిన సన్న వడ్లను అమ్ముకున్నారు.
- మిల్లర్ల వద్ద మిగిలిన 16లక్షల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం అమ్ముకున్నారు.
- కోట్లు కూడబెట్టుకున్నారు.
- రైతులకు ప్రభుత్వం 2390 రూపాయలు చెల్లించింది.
- అదనంగా రూ. 500 బోనస్ కూడా ఇచ్చింది.
- రైతుకు సరాసరి ప్రభుత్వం రూ. 3000 చెల్లించినట్లయ్యింది.
- ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సన్న బియ్యం బడా మిలర్లు అమ్ముకున్నారు.
- "ఎఫ్ సి ఐ" కి దొడ్డు బియ్యం (కామన్) పెడతామని ప్రభుత్వాన్ని ఒప్పించారు.

- విజిలెన్స్ దాడులతో తేలిన లెక్క సరి చేస్తా మంటున్నారు.
- కన్నం చిన్నది..దోపిడీ పెద్దది.
- మిఠాయి పొట్లం తిన్నట్లు లాభాలు తింటున్నారు.
- ప్రభుత్వానికి నష్టాలు చూపిస్తున్నారు.
- చేదు కాకర కాయ తిన్నట్లు ముఖాలు పెడుతున్నారు.
- ప్రభుత్వాన్ని పదే పదే మోసం చేస్తున్నారు.
- ప్రభుత్వం కళ్లుగప్పి దొంగ లెక్కలు చూపిస్తున్నారా!
- అక్రమాలను అరికట్టాల్సిన సివిల్ సప్లై సలహాదారుడు చేస్తున్నదేమిటి?
- ప్రభుత్వాన్ని నిలువు దోపిడీ చేయడమేనా మిల్లర్ల పని?

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో వున్న బడా మిల్లర్ల తెలివి తేటలు మామూలుగా లేవు. ప్రభుత్వానికి ఏకంగా 1200కోట్లు నష్టంచేకూర్చారు. మిల్లర్లు రూ.600కోట్లు లాభం చేసుకున్నారు. కోట్లు కూడబెట్టుకున్నారు. పైగా తాము అన్యాయమైపోతున్నామని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.

పప్పుబె ల్లాల్లా ప్రభుత్వ ధనం దోచుకుతింటున్నారు. గత సీజన్‌లో ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తెలంగాణలోని మిల్లర్లకు సమకూర్చారు. అందులో మేలైన వడ్లను కొంత మంది బడా మిల్లర్లు పక్కన పెట్టుకున్నారు. ప్రభుత్వానికి 16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బాకీ పడ్డారు. ఈ విషయం ఇటీవల జరిగిన విజిలెన్స్ దాడుల్లో లెక్క తేలింది. మరి బడా మిల్లర్ల వద్ద వుండాల్సిన ధాన్యం ఏమైందన్న దానిపై విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల వద్ద నుంచి ప్రభుత్వం క్వింటాలుకు మేలు రకం రూ.2390లకు సేకరించింది. రైతులకు అదనంగా రూ.500 బోసన్ కూడా చెల్లించింది. అంటే రైతు నుంచి క్వింటాల్ ధాన్యానికి సరాసరి రూ.30000 వేలు చెల్లించినట్లైంది. అందులో నుంచి మిల్లర్లు 16లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను ఇతర రాష్ట్రాలకు రూ.3500లకు అమ్ముకున్నారు. అలా వడ్లు అమ్మకంతోనే మిల్లరు ఏకంగా రూ.600 కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. ఒక్క ఏసికే మీదనే రూ.2.2లక్షల రూపాయలు లాభం పొందారు. అయితే ప్రభుత్వానికి తేలిన లెక్క ప్రకారం సన్న బియ్యం సమకూర్చాలి.

కాని సన్న బియ్యం మిల్లర్ల వద్దలేదు. అందుకు అవసరమైన వడ్లను ఏనాడో మిల్లర్లు అమ్ముకున్నారు. కోట్ల రూపాయలు జేబుల్లో వేసుకున్నారు. కాని తాము అన్యాయమైపోతున్నామని పెడబొబ్బలు పెడుతున్నారు. నష్టాలు వస్తున్నాయని మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ప్రభుత్వం నుంచి మిల్లింగ్ చార్జీలు కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మిల్లింతో వచ్చే ఇతర ఉప ఉత్పత్తులను అమ్ముకొని లాభాలు ఆర్జిస్తూనే వున్నారు. పైగా 16లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కూడా అదనంగా అమ్ముకున్నారు. తమ వద్ద ఒక్క వడ్ల గింజ కూడా లేదని బుకాయిస్తూ వచ్చారు. మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లు విజిలెన్స్ దారులు చేసి తమను దోషులను చేస్తున్నారని ప్రభుత్వం మీదనే మిల్లర్లు కారాలు మిరియాలు నూరారు. ఏకంగా మిల్లులే మూసేస్తామని ప్రభుత్వానికే అల్టిమేటమ్ జారీ చేశారు. విజిలెన్స్ ఎంక్వైరీలో అసలు విషయాలు వెలుగులోకి వచ్చే సరికి సన్న బియ్యానికి బదులు , దొడ్డు బియ్యం పెడతామని ప్రభుత్వాన్ని ఒప్పించారు. మెప్పించారు. ప్రాదేయపడి ప్రభుత్వాన్ని ప్రసన్నం చేసుకున్నారు. అయితే ఇక్కడే అసలు ట్విస్టు దాగి వుంది.

రైతుల నుంచి సేకరించిన వడ్లకు ప్రభుత్వం బోనస్‌తో కలిసి సరాసరి రూ.3000 చెల్లించింది. అవే వడ్లను బడా మిల్లర్లు బహిరంగ మార్కెట్‌లో ఇతర రాష్ట్రాలకు రూ.3500కు అమ్ముకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి దొడ్డు బియ్యం (కామన్ రకం) తెప్పించారు. ఒప్పందం ప్రకారం ఎఫ్‌సిఐకి బియ్యం పెడతామంటున్నారు. ఎఫ్‌సిఐ సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం పెట్టేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించారు. మిల్లర్ల లోగుట్టు తెలియకుండా ప్రభుత్వ పెద్దలు కూడా మిల్లర్ల విన్నపాన్ని అంగీకరించారు. సన్న వడ్లును క్వింటాలుకు రూ.3500 చొప్పున అమ్ముకున్న మిల్లర్లు దొడ్డు బియ్యాన్ని రూ.3500 చెల్లించి తెచ్చినట్లు సమాచారం. అంటే వడ్లను క్వింటాలుకు రూ.3500 అమ్ముకున్నారు. ఆ వడ్ల నుంచి వచ్చే బియ్యం కేవలం 64 కిలోలు మాత్రమే. కాని వంద కిలోల దొడ్డు బియ్యాన్ని రూ.3500 తెప్పించి ఇస్తామంటున్నారు. అంటే క్వింటాలు బియ్యం రావడానికి అవసరమయ్యే వడ్ల మీద కనీసం రూ.1500లకు పైగా మిల్లర్లు లాభం పొందారు. మొత్తం 16లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల మీద సుమారు 600కోట్ల రూపాయల లాభం పొందినట్లు లెక్కలు చెబుతున్నాయి. నిజానికి మిల్లర్లు సన్న రకాలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించాలి. కాని దొడ్డు రకం

ఇస్తామన్నారు. ఒప్పించి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఇది చిన్న వ్యవహారంగా కూడా కనిపించకుండా ప్రభుత్వాన్ని నిండా ముంచేస్తున్నారు. కన్నం చిన్నదిగా కనిపించినా దోపిడీ మాత్రం 600 కోట్లుగా తేలుతోంది. ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారులుకూడా పసిగట్టలేకపోయారా? లేక మిల్లర్లకు సహకరించారా? అన్నది తేలాలి. ఇక రెండో విషమేమిటంటే వడ్ల మీద పూర్తి అవగాహన వున్న సివిల్ సప్లై అధికారులు మిల్లర్లకు సహకరించారా? లేక మిల్లర్లకే సలహాలు ఇచ్చిన కోట్లు లాభం చూసేలా చేశారా? అనేది తేలాలి. అటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మోసం చేశారు. ఇటు కమీషనర్‌ను కూడా కళ్లు గప్పారు. మిల్లర్లకు సహకరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే మోసం చేసేందుకు మిల్లర్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులు వేస్తూనే వున్నారు. ప్రభుత్వ మెతక తనం అలుసుగా తీసుకుంటున్నారు. ప్రతి విషయంలోనూ ఎలా లాభం పొందాలన్నదానిపై మిల్లర్లు దృష్టి పెడుతున్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ ప్రభుత్వానికి సలహా దారుడుగా వున్న నాయకులు ఏం చేస్తున్నట్లు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సివిల్ సప్లై శాఖకు సలహా దారుడుగా వున్న మిల్లర్

ఎవరికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారు? అనేది కూడా తేలిపోయింది. ప్రభుత్వానికి నష్టం రాకుండా మిల్లర్లు ఇబ్బంది పడకుండా బ్యాలెన్స్ చేయాల్సిన బాధ్యతలో వున్న సలహాదారుడు ఏం చేస్తున్నట్లు అనే వాదనలు కూడా వినిస్తున్నాయి. ప్రభుత్వానికి మిల్లర్లు కన్నం పెడుతున్నారన్న సంగతిని ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదు? తాను మిల్లర్లలో ఒకరుగా వుండి ప్రభుత్వానికి నష్టం చేకూర్చడానికేనా? అనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. సలహాదారుడికి తెలియకుండా ఇంత పెద్ద మోసం జరిగే అవకాశం లేదు. అదికారులకు తెలియకుండా చీమ చిటుక్కుమనేది కాదు. మిల్లర్లు లాభపడుతూ, ప్రభుత్వానికి నష్టం చేకూర్చడం అంటేనే వ్యవస్థను కప్పకూల్చినట్లు లెక్క. పైగా తమకు అన్యాయం జరిగిందని మిల్లర్లు చెబుతున్నదానిపై ఎలాంటి విచారణ జరకుండానే దారులు ఎలా వేస్తున్నారు. నిజంగానే సన్న బియ్యానికి సరిసమానైన సన్న బియ్యం ఇస్తున్నారా? అంటే అదీ లేదు. సన్నబియ్యానికి బదులు దొడ్డు బియ్యం ఇస్తామని చెబుతున్నారు. వడ్లు అమ్ముకుంటే ఇన్ని వందల కోట్ల లాభాలు చూసిన మిల్లర్లు బియ్యం అమ్ముకునే అవకాశం వస్తే ఏం చేస్తారనేది ఊహింకుంటేనే భయంకరంగా వుంది. ఒక రకంగా బడా మిల్లర్లంతా కలిసి ఏకంగా ప్రభుత్వాన్నే నిలువు దోపిడీ చేస్తున్నట్లు కనిపిస్తోంది. వెలుగులోకి వచ్చిన మిల్లర్ల మోసంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. ఏం చర్యలు తీసుకుంటుందో చూడాలి.. మరి!!



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 01-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 165 రూ॥ 6.00





# బండికి మళ్ళీ పగ్గాలు..
# కాషాయ జెండా రెపరెపలు!!

## బండికి పగ్గాలిస్తే పరుగులే..తెలంగాణలో కాషాయ జెండాలు ఎగురుడే!











ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- రెండేళ్లలో తెలంగాణ కాషాయ మయమే!
- కరీంనగర్ సభతో సమర శంఖం పూరించినట్లే!
- తెలంగాణ సెంటిమెంట్ కరీంనగర్ లో కాషాయ జాతరే!
- అమిత్ షా అడుగులతో కమలంలో కదనోత్సాహం నిండుడే!
- వచ్చే ఎన్నికలలో గెలిచే దాకా ఇక సమరమే.
- రెండు ఎమ్మెల్సీ లు గెలిచి బోణి కొట్టడమే.
- హైదరాబాద్ లో మూడు కార్పొరేషన్లు కమలం కైవసమే!
- బండి రాకతో శ్రేణుల్లో సంబరాల మోత మోగుడే!
- మళ్ళీ బండి వస్తున్నాడని తెలిసి పోరుకు ఊర్లన్నీ సిద్దమే!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో కాషాయ జెండా ఎగిరితే ప్రజల కష్టాలు తీరుతాయి. డబులింజన్ సర్కారు వస్తే అభివృద్దిలో డబుల్ బొనాంజా వచ్చినట్లే అని తెలంగాణ కాషాయ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. దేశంలో 21 రాష్ట్రాలలో బిజేపి ప్రభుత్వం వుండడం, కేంద్రంలోనూ బిజేపి సర్కారు వుండడం వల్ల ఆయా రాష్ట్రాలు ప్రగతిలో పరుగులు పెడుతున్నాయన్నది నిజం. అందుకే ఈసారి తెలంగాణలోనూ బిజేపి అదికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారం వచ్చేదాకా బిజేపి శ్రేణులు కష్టపడేందుకు సిద్దంగా వున్నారు. దానికి తోడు కేంద్ర బిజేపి పెద్దలు ఇప్పటికే చెప్పినట్లు ఈసారి తెలంగాణ మీద ప్రత్యేక దృష్టిపెడతారని తెలుస్తోంది. అందుకు ఎన్నికలకు రెండేళ్ల ముందే ఎన్నికల సమర శంఖ పూరించేందుకు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా కరీంనగర్ రానున్నారు. కరీంనగర్ అంటే తెలంగాణ ప్రజలకు ఎంతో సెంటిమెంటు. రాజకీయ పార్టీలకు కూడా ఆ సెంటిమెంటు వర్తిస్తుందని అంటారు. గతంలో బిఆర్ఎస్ కూడా కరీంనగర్ నుంచే సింహ గర్జన చేసింది. ఉద్యమ కాలానికి కరీంనగర్ ఊపిరిపోసింది. 2014 ఎన్నికల సమయంలోనూ బిఆర్ఎస్ ప్రచారం కరీంనగర్ నుంచే మొదలు పెట్టింది. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ కూడా తొలి ఎన్నికల ప్రచారం ఉమ్మడి కరీంనగర్ నుంచే ప్రారంభించింది. సిఎం. రేవంత్‌రెడ్డి పిపిసి. అధ్యక్షుడు అయిన తర్వాత తొలి సభ కూడా జగిత్యాల కావడం విశేషం. అలాగే ఈసారి బిజేపి కూడా తెలంగాణ ప్రజలకు సెంటిమెంటుగా మారిన కరీంనగర్ నుంచే అమిత్‌షా ఎన్నికలకు శ్రేణులను సిద్దం చేయడానికి వస్తున్నారు. పనిలో పనిగా తెలంగాణకు కొత్త అధ్యక్షుడు కూడా వచ్చే సమయం ఆసన్నమైంది. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త అధ్యక్షుడి ప్రకటన కూడా రాబోతోంది. అందుకు ముందుగానే, అన్ని పార్టీలకంటే ముందే కరీంనగర్ సెంటిమెంటు అనుకూలంగా మల్చుకునేందుకు బిజేపి కసరత్తు మొదలు పెట్టింది. ఈసారి మళ్లీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పార్టీ శ్రేణులకు సంకేతాలు కూడా అందుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా బిజేపి పెద్దలు సేకరించిన సమచారం మేరకు మళ్లీ బండి సంజయ్‌కే పార్టీ పగ్గాలు అప్పగిస్తే, బిజేపి విజయం ఖాయమని తేలినట్లు కూడా సమాచారం. తెలంగాణ ప్రజలు కూడా పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విసిగిపోయారు. మూడేళ్లలోనే కాంగ్రెస్ మీద కోపం పెంచుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అలవికాని హామీల అమలుపై ప్రజాప్రభుత్వం ఎప్పుడో చేతులెత్తేసింది. ఆరు గ్యారెంటీలు ఆనాడే అటకెక్కించింది. అమలు చేసే దారి కూడా లేదు. ప్రజలు మోసపోయాని కూడా అప్పుడే తెలుసుకున్నారు. బిజేపిని గెలిపించుకున్నా బాగుండేదన్న అభిప్రాయానికి ప్రజలు వచ్చారు. దాంతో రాష్ట్ర బిజేపి పగ్గాలు మళ్లీ బండికి ఇస్తే పార్టీ తెలంగాణలో పరుగులు పెడుతుందన్న పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్షుడుగా ప్రకటించిన రోజు పార్టీనాయకులు , కార్యకర్తలు సంబరాలతోపాటు, సమరానికి కూడ ఆదే రోజు సిద్దమౌతారని సంకేతాలు అందుతున్నాయి. ఎందుకంటే గతంలో బండి సంజయ్ అధ్యక్షుడుగా వున్న సమయంలో పార్టీ ఎంత విస్తరించిందో అందరికీ తెలిసిందే. పైగా ఆయన చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర అనేది ఎలా పని చేసిందో తెలియంది కాదు. ఆ సమయంలో రెండు ఉప ఎన్నికల్లోనూ బిజేపి గెలిచింది. ఇక తెలంగాణలో బిజేపికి తిరుగులేదని తేలింది. ఈటెల రాజేందర్ రాజీనామాతో వచ్చిన హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బిజేపి శ్రేణులు పడిన శ్రమ వెనుకాల బండి సంజయ్ అనే నాయకత్వం వుంది. ఆయన నాయకత్వంలో బిజేపి శ్రేణులు ఎంత శ్రమించాయో అందరికీ తెలుసు. తెలంగాణ బిజేపిలో బండి సంజయ్ అనే పేరే ఒక వైబ్రేషన్. అలాంటి నాయకుడు మళ్లీ ప్రెసిడెంటుగా వస్తే ఇక పార్టీకి ఎదురుండదు. తిరుగుండదు. బండి సంజయ్ అధ్యక్షుడు అయిన కొత్తలో వచ్చిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలిచిన సీట్లతోనే బిజేపి హవా ఎలా పెరిగిందో చూసిందే. బండి నాయకత్వాన్ని ఆ రోజుల్లో బిఆర్ఎస్ తక్కువగా అంచానా వేసింది. కాని అందరి అంచనాలు తలకిందులు చేసేలా ఏకంగా 49 కార్పోరేటర్ సీట్లు సాధించి బిజేపి అగ్ర భాగాన నిలిచింది. తర్వాత వచ్చిన దుబ్బాక ఉప ఎన్నికల్లో బిజేపి గెలుస్తుందని ఎవరూ ఊహించలేదు. అందరి ఊహలను తలకిందులు చేసేలా బండి సంజయ్ చేసిన రాజకీయం ఇప్పటికీ ప్రజలకు గుర్తుంది. ఆయన సాగించిన పోరాటం చేసిన ప్రచారం, కార్యకర్తలను ఉత్సాహ పర్చిన విధానంలో తొలి ఉప ఎన్నికను గెల్చుకొని కాషాయ జెండాను రెప రెపలాడించారు. బిజేపికి తొలి బోణీ కొట్టారు. తర్వాత జిహెచ్ఎంసిలో అత్యధిక కార్పోరేటర్లు గెలిచారు. ఆ సమయంలో నగరంలో బండిసంజయ్ సభలకు ప్రజలు తండోప తండాలుగా హజరయ్యారు. బిజేపి మీద ప్రజలకు వున్న అభిమానాన్ని చాటుకున్నారు. అలా ప్రజలను, ఇటు పార్టీ నాయకులు, కార్యకర్తలను బండి సంజయ్ ఉత్సాహ పర్చడంతో బిజేపి ఉర్రూతలూగింది. జిహెచ్ఎంసిని కైవసం చేసుకునేదాకా వెళ్లింది. అయినా బిజేపి అంతటి విజయం సామాన్యమైంది కాదు. ఆ గెలుపంతా ఆ నాడే బండి సంజయ్ ఖాతాలోపడింది. రెండో ఉప ఎన్నిక హుజూరాబాద్ గెలిపించుకొని తన నాయకత్వానికి తిరుగులేదని పించారు. ఇక తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు గెలవడమే తరువాయి అనుకున్నారు. కాని అనూహ్యంగా బండి సంజయ్‌ని పక్కన పెట్టారు. దాంతో తెలంగాణ ప్రజలో, పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం ఆవహించింది. నిర్వేదానికి లోనైంది. అప్పటి నుంచి మళ్లీ బండి సంజయ్ ఎప్పుడు అధ్యక్షుడు అవుతారా? అని తెలంగాణ ఎదురు చూస్తోంది. అయితే ఆయన కేంద్ర మంత్రిగా వుంటూ కూడా పార్టీ పటిష్టతకు పని చేసే తీరు అందరికీ ఆదర్శం. తెలంగాణలో ఆ మధ్య జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నిక బాధ్యతను తన భుజాన వేసుకొని బండి సంజయ్ గెలిపించారు. తెలంగాణలో వచ్చే ఏడాది మరో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులోనూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కావడం గమనార్హం. తెలంగాణలో పట్టభద్రుల ఎన్నికల్లో బిజేపి విజయం సాధిస్తే, వచ్చే ఎన్నికల్లో గెలుపు పెద్ద కష్టమైన పని కాదు. సార్వత్రిక ఎన్నికలు నల్లేరు మీద నడకే అవుతుంది. అందువల్ల వచ్చే రెండు మూడు నెలల్లో బండి సంజయ్ మళ్లీ అధ్యక్షుడుగా తిరిగి వస్తారనే సంకేతాలు ఇప్పటికే వెలువడుతున్నాయి. దాంతో పార్టీ శ్రేణుల్లో నమ్మకంతోపాటు ధైర్యం కూడా కనిపిస్తోంది. ఈసారి బిజేపి గెలిస్తే ఇక కారు పర్మనెంటుగా షెడ్డుకే పరిమితం కావడం తథ్యం. కాంగ్రెస్‌పార్టీ ఇక హస్తసాముద్రికం చూసుకుంటూ కాలం గడపాల్సిందే అని బిజేపి శ్రేణులు ఇప్పటికే అంటున్నారు. ఏది ఏమైనా బండి సంజయ్ రాకతో తెలంగాణ అంతటా రాజకీయ పండుగ వాతావరణం ఏర్పడుంతుందని చెప్పడంలో సందేహం లేదు. బండి సంజయ్ నాయకత్వం వుంటేనే తెలంగాణలో బిజేపి మరింత బలపడి విజయం సాదిస్తుందని చెప్పడంలో అనుమానమే లేదు. ప్రధాని నరేంద్ర మోడీ చరిష్మా, హెూం మంత్రి అమిత్‌షా వ్యూహాలు, బండి సంజయ్ అడుగులు, ఎన్నికల వ్యూహాలు కలిస్తే ఇక బిజేపికి ఎదురే వుండదని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.



నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

22nd ANNIVERSARY

తెలుగు వార్తా పత్రిక



గురువారం 01-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 165 రూ॥ 6.00




# సిరిసిల్లకు సీఎం వరాల జల్లు

•సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి

**రూ.345.78 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

- నేతన్న బజార్.. యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు
- వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.99.40 కోట్లు
- అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ రోడ్‌షో.. రగుడు వద్ద బహిరంగ సభ

సిరిసిల్ల, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించి మొత్తం రూ.345.78 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సిరిసిల్ల నియోజకవర్గానికి ఆయన తొలిసారి రావడంతో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. కరీంనగర్‌లో నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం సిరిసిల్లకు చేరుకున్న సీఎం.. అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు రోడ్‌షో, పాదయాత్రలో పాల్గొన్నారు.

### నేతన్న బజార్‌కు శ్రీకారం

సిరిసిల్ల చేనేత రంగానికి ఊతమిచ్చేలా నేతన్న బజార్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సిరిసిల్ల, వేములవాడలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలకు కూడా శ్రీకారం చుట్టారు. సిరిసిల్ల, కోనరావుపేటలో తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుకు శంకుస్థాపనలు చేశారు.

### వేములవాడకు రూ.99.40 కోట్లు

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.99.40 కోట్లతో శంకుస్థాపన చేశారు. సిరిసిల్ల, వేములవాడలో ఆర్డీవో కార్యాలయాలు, నాలుగు తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టారు.

### గిడ్డంగులు.. మహిళా శక్తి భవన్

రుద్రంగిలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గిడ్డంగులు, పెద్దూరులో ఇందిరా మహిళా శక్తి భవన్ వంటి పనులను ప్రారంభించారు. వేములవాడలో మహిళా పోలీస్‌స్టేషన్, సిరిసిల్ల--వేములవాడలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

### భారీ బహిరంగ సభ

అంబేద్కర్ చౌరస్తా నుంచి సభా ప్రాంగణం వరకు నిర్వహించిన రోడ్‌షో అనంతరం రగుడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సిరిసిల్ల నియోజకవర్గం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఈ పర్యటనకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది.

### అభివృద్ధిపై శ్వేతపత్రం కోరిన కేటీఆర్

సీఎం పర్యటనకు ముందు కేటీఆర్ సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నేతన్నల బకాయిలు, నూలు సబ్సిడీ, చేనేత-వస్త్ర రంగానికి సంబంధించిన అంశాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి పనులకు కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్ చేశారు.



నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

## అధికారులతో ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై సీఎం సమీక్ష

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ప్రజాపాలన-ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎంతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
కరీంనగర్‌లో నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని సీఎం ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన రూ.350.78 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

### అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలుపై వివరాలు తెలుసుకున్నారు.

### మంత్రులు.. ప్రజాప్రతినిధుల హాజరు

కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కరీంనగర్ మేయర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీ ఆస్తుల లెక్క తేలుస్తా..

**మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్!**



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి చెందిన మొత్తం ఆస్తుల వివరాలపై ధైర్యముంటే తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

మాదాపూర్, హైటెక్ సిటీ పరిసరాల్లో ఉన్న పలు స్టార్/ఫైవ్ స్టార్ హోటళ్ళు కేసీఆర్ కుటుంబ సభ్యులు లేదా వారి అనుచరుల పేరిట లేవని చెప్పగలరా? అని ప్రశ్నించారు. అవి వారివేనని తాను నిరూపిస్తానని, నిరూపించకపోతే తన పేరు మార్చుకుంటానని సవాల్ చేశారు.
గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన వ్యక్తుల పేరిట ఉన్న వేల కోట్ల రూపాయల ఆస్తులు, భూములు కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కేసీఆర్ కుటుంబీకుల పేరిట ఎలా బదిలీ అయ్యాయో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి అమెరికా, సింగపూర్ వంటి



దేశాల్లో భారీగా పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. దుబాయ్ పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుక్కి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.



# రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ సీఎంగా..!

- కాంగ్రెస్‌పై ప్రజల్లో పశ్చాత్తాపం.. త్వరలోనే తెలంగాణ వీధుల్లో తిరుగుబాటు
- బీజేపీతో పొత్తు ప్రశ్నే లేదు.. 26 ఏళ్లలో ఒక్కసారి కూడా పెట్టుకోలేదు
- డీలిమిటేషన్‌లో దక్షిణానికి అన్యాయం జరగనివ్వం.. దామాషా ప్రకారం సీట్లు పెంచితేనే మద్దతు
- అమిత్‌షా హామీలను నమ్మలేం.. తెలంగాణకు ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు
- ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్-2026లో కేటీఆర్ వ్యాఖ్యలు

కొచ్చి,, నేటిధాత్రి:
తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, రెండేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొచ్చిలోని గ్రాండ్ హయత్‌లో జరుగుతున్న ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్-2026లో ఆయన సమకాలీన రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.
ముఖ్యమంత్రి అభ్యర్థి మీరేనా అని ప్రశ్నించగా.. తాను సీఎం అభ్యర్థిని కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో ఇప్పుడు 'గుర్తు చేసుకోవడం-పశ్చాత్తాపం-తిరుగుబాటు' కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించినందుకు తెలంగాణ ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని, త్వరలోనే రాష్ట్ర వీధుల్లో తిరుగుబాటు వస్తుందని అన్నారు. రెండేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### 1.8 శాతం తేడాతో అధికారం కోల్పోయాం

2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు.

### బీజేపీతో పొత్తు ఉండదు

బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకునే ప్రశ్నే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. గత 26 ఏళ్లలో ఒక్కసారి కూడా బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదన్నారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేశామని చెప్పారు. భావజాలపరంగా బీఆర్ఎస్, బీజేపీకి భిన్నమైన పార్టీలని పేర్కొన్నారు. బీజేపీతో పొత్తుపై వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు.

### దామాషా ప్రకారం సీట్లు పెంచితేనే మద్దతు

పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన అంశంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా చూడాలని కేటీఆర్ అన్నారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు జనాభా ఆధారిత పునర్విభజన వల్ల ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. సీట్లు పెంచాలంటే లోక్‌సభతో పాటు అసెంబ్లీ సీట్లను కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

### అమిత్‌షా హామీలపై నమ్మకం లేదు

పునర్విభజన వల్ల ఏ రాష్ట్రానికి అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీలను తాము నమ్మలేమని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీల్లో అనేకం ఇంకా అమలు కాలేదని పేర్కొన్నారు. దామాషా ప్రకారం సీట్ల పెంపుపై స్పష్టమైన హామీ ఉంటేనే మద్దతు ఇస్తామని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం, పునర్విభజన అంశాలపై ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో విస్తృత చర్చ జరిగింది. బీఆర్ఎస్ తరఫున కేఆర్ సురేశ్‌రెడ్డి కూడా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య వాటాను కాపాడే విధానం ఉండాలని అభిప్రాయపడ్డారు.

### రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

తెలంగాణ ప్రయోజనాల కంటే ఢిల్లీ నాయకత్వానికి విధేయతకే రేవంత్‌రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర ప్రయోజనాల దృష్టితో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

### రాహుల్‌గాంధీపైనా వ్యాఖ్యలు

దేశంలో యువత, విద్యార్థులతో కలిసి ప్రజల సమస్యలపై పోరాడడంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ విఫలమయ్యారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అసంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు.



# సిరిసిల్ల ఏమైనా శత్రు రాజ్యమా?

## రేవంత్ రెడ్డి.. చూసి నేర్చుకొని రా

- సిరిసిల్లపై దండయాత్ర ఎందుకు..? పోలీసులతో ప్రజల తలరాతలు మారవు
- ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది?
- ఆరు డీఏలు పెండింగ్.. నాలుగేళ్లయినా పీఆర్సీ లేదు: హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ప్రజలకు సేవ చేయడానికి వెళ్లాలి కానీ.. సిరిసిల్లపై దండయాత్ర చేయడానికి వెళ్లినట్లుగా ఎందుకంత హడావుడి చేస్తున్నారని ప్రశ్నించారు. సిరిసిల్ల తెలంగాణలోనే ఉందని.. ఏమైనా శత్రు రాజ్యమా..? అని వ్యాఖ్యానించారు. పర్యటన నేపథ్యంలో భారీగా పోలీసులను మోహరించి, తెల్లవారుజామునే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులను అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.

### కేటీఆర్‌కు ముందు.. తర్వాత సిరిసిల్లను చూడండి

సిరిసిల్ల కేటీఆర్ ఎమ్మెల్యే కాకముందు ఎలా ఉంది.. ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత ఎలా మారిందో అక్కడి ప్రజలను అడిగితే చెబుతారని హరీశ్‌రావు అన్నారు. సిరిసిల్ల అభివృద్ధిలో కేటీఆర్ కృషి ఉందని పేర్కొన్నారు. కాళేశ్వరం జలాలు, మానేరు పరివాహక ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌లు, మున్సిపాలిటీ అభివృద్ధి, చేనేత రంగానికి చేసిన కార్యక్రమాలను పరిశీలించాలని రేవంత్‌రెడ్డికి సూచించారు. గతంలో చేసినదానికంటే ఎక్కువ అభివృద్ధి చేసి ప్రజల మనసులు గెలవాలని అన్నారు.

### పోలీసులతో ప్రజల మనసులు గెలవలేరు

బయటి నుంచి పోలీసులను, ఇతరులను తీసుకొచ్చి పర్యటన నిర్వహించినంత మాత్రాన సిరిసిల్ల ప్రజల తలరాతలు మారవని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిరిసిల్ల అభివృద్ధిని చూసి నేర్చుకోవాలని రేవంత్‌రెడ్డికి సూచించారు.

### ఉద్యోగుల సమస్యలపైనా విమర్శలు

మరోవైపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను హరీశ్‌రావు ప్రస్తావించారు. సెక్రటేరియట్‌లో ఆర్థికశాఖ మంత్రి ఛాంబర్ ఎదుట రిటైర్డ్ ఉద్యోగులు ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం గతంలో ఎన్నడూ లేదన్నారు. జీపీఎఫ్ సొమ్ము, పెన్షన్ బకాయిలు, డీఏలు, పీఆర్సీ కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

### 'ఆరు డీఏలు పెండింగ్'

దేశంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం తెలంగాణేనని హరీశ్‌రావు అన్నారు. నాలుగేళ్లయినా పీఆర్సీ రాని పరిస్థితి ఉందని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### సిరిసిల్ల నుంచి సెక్రటేరియట్ వరకు.. ప్రశ్నల వర్షం

సిరిసిల్ల అభివృద్ధి, పోలీసుల మోహరింపు నుంచి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల వరకు హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంతో పాటు ఉద్యోగుల డీఏలు, పీఆర్సీ, జీపీఎఫ్, పెన్షన్ బకాయిలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

## గ్రామసభల నిర్ణయాలకే ప్రాధాన్యం

- వీబీ-జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష
- అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించాలి
- పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలను గౌరవించాలి
- పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట



హైదరాబాద్, నేటిధాత్రి:
వీబీ-జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితులపై సమీక్షించారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకుల నుంచి గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.
గ్రామపంచాయతీల పాత్ర, బాధ్యతలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.
ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనానికి పెద్దపీట వేయాలని మంత్రి తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు
ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి వీబీ-జీ రామ్ జీ అమలును మరింత పటిష్ఠం చేయాలని సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచ్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలో 40 లక్షల టన్నుల

## బొగ్గు మాయం!

- సంస్థను ప్రైవేటుకు అప్పగించే కుట్ర: బాల్క సుమన్
- సింగరేణి రాష్ట్ర వాటా 51 శాతం విక్రయించే యత్నం
- కార్మికులకు నికర లాభాల్లో 36 శాతం వాటా ఇవ్వాలి
- సిరిసిల్లకు ఎన్ని నిధులిస్తారో సీఎం చెప్పాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. సింగరేణిని రాష్ట్ర ప్రభుత్వం అవినీతిమయం చేసిందని, సంస్థలోని రాష్ట్ర ప్రభుత్వ 51 శాతం వాటాను ప్రైవేటుకు విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. సింగరేణి సంస్థను విక్రయిస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికులకు నికర లాభాల్లో 36 శాతం వాటా ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అక్టోబర్ 5న సింగరేణి బొగ్గు ప్రాంతాల నేతలు, కార్మిక సంఘాలతో కేటీఆర్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.
సిరిసిల్ల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని నిధులు కేటాయిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు నీటి కేటాయింపులపైనా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు.





# Tirupati Reddy's efforts to support his brother and drive Kodangal's development

**NetiDhathri , Hyderabad :**

As Chief Minister Revanth Reddy remains occupied with state-level deve lopment programs and administration, Tirupati Reddy oversees the affairs of the Kodangal constituency—represented by the CM—and addresses public grievances. He remains constantly accessible to the people of the constituency and strives to resolve local issues. On behalf of his family, he has undertaken numerous service initiatives within the constituency. He has facilitated the establishment of a local bus depot and the construction of school buildings by either purchasing land for these purposes or donating his own property. The Chief Minister himself has publicly acknowledged that Tirupati Reddy has provided financial assistance to many poor and deserving individuals in the constituency. He has also actively participated in grassroots service activities, such as distributing smartphones to local Anganwadi teachers. Tirupati Reddy responded positively when HYDRA—the agency responsible for lake conservation in Hyderabad—issued a notice regarding his residence in Madhapur's Amar Society. Demonstrating his respect for the law, he declared, "The law applies equally to everyone; if it is determined that my house violates regulations (by being in the buffer zone), I have no objection to its demolition." Without seeking high-ranking political positions for himself, he has focused on managing the family business while steadfastly supporting Revanth Reddy's political rise and the Congress party's success. Serving as the in-charge for the Kodangal constituency, he remains accessible to local residents at the grassroots level—much like a family member—whenever they face a need or a problem. He personally oversees various develo pment initiatives and foundation-laying ceremonies in the constituency, such as road expansion and infrastructure creation. He actively participates in public welfare programs—including the distribution of Kalyana Lakshmi scheme cheques and housing units—ensuring that beneficiaries receive assistance promptly. By assuring Kodangal party workers that he stands by them at any time, he instills confidence and morale within the local political cadre. Notably, Chief Minister Revanth Reddy has publicly acknowledged and appreciated his brother's role in shouldering the responsibility of the constituency's people and providing support while he himself remains occupied with state-level duties. Under the supervision of Kodangal constituency in-charge Anumula Tirupati Reddy and the leadership of Chief Minister Anumula Revanth Reddy, extensive development works and service activities in the education and healthcare sectors are proceeding rapidly to transform the Kodangal region into a model constituency.

**Revolutionary Changes in the Education Sector**

An educational hub spanning approximately 225 acres is being established to transform Kodangal into a major educational center within the state. A Government Medical College has been set up in Kodangal to provide quality medical education to students from rural areas. To bring higher education opportunities closer to the constituency's youth, colleges for Engineering, Agriculture, Nursing, Paramedical studies, Polytechnic, and ITI have been sanctioned, and their construction is being expedited. A comprehensive residential school and a Sainik School are being established to provide free, world-class education to underprivileged students. Anumula Tirupati Reddy donated his family's land to facilitate the construction of local school buildings and the creation of educational infrastructure. He is also actively supervising the ongoing construction of Degree and residential school buildings in the Maddur municipal area.

**Enhancing Healthcare Infrastructure**

The goal is to provide free, corporate-standard medical care locally to the people of the backward Kodangal region, eliminating the need for them to travel to Hyderabad or other cities. A 430-bed Government General Hospital (GGH) equipped with state-of-the-art facilities is being constructed in Kodangal; the foundation stone has been laid, and work is proceeding






..apidly. A dedicated 'Mother and Child ..ealth' hospital has also been made operational to ensure the well-being of pregnant women and infants. He is taking the initiative to organize free medical check-up camps in various villages across the Tirupati Reddy constituency with the support of voluntary organizations and to ensure the free distribution of medicines to the poor.

**Specific Service Initiatives (Community Service)**

In addition to taking government schemes to the public, various personal service initiatives are being undertaken. To ensure students do not suffer from hunger, a centralized kitchen in Kodangal has been established to provide them with quality mid-day meals. To alleviate transportation difficulties for the people of the Kodangal region, land was personally purchased and gifted to the government for the establishment of a bus depot. Efforts to market products made by women from self-help groups via global platforms like Amazon, as well as the distribution of 'Indiramma' sarees to women, are being successfully executed at the grassroots level. Tirupati Reddy personally oversees the delivery of cheques for government welfare schemes—such as Kalyana Lakshmi and Shaadi Mubarak, which support the marriages of daughters from poor families in the constituency—directly to the beneficiaries' homes.

**Reconstruction of the Sri Mahalakshmi Venkateswara Swamy Temple**

This ancient temple in Kodangal is known as the 'Tirupati of the Poor.' Devotees visit the temple not only from Telangana but also from neighboring states like Karnataka and Maharashtra. Chief Minister Revanth Reddy has sanctioned ¹ 110 crore to transform this temple into a magnificent spiritual center in South India. The temple is being reconstr ucted across an area of approximately 5.63 acres, featuring black granite stones and magnificent *Rajagopurams* (grand entrance towers) that mirror the archite ctural style of the Tirumala Srivari temple. Facilities such as a state-of-the-art Pushka rini (temple tank), Kalyanakatta (tonsuring center), Nitya Annadana Satram (free meal distribution center), and spacious temple precincts are being constructed for the convenience of devotees.

**Makthal-Narayanpet-Kodangal Lift Irrigation Scheme**

Due to its elevated terrain, the Kodangal constituency previously lacked irrigation water sources. This massive project was undertaken to transform this drought-prone region into a lush, green area by diverting water from the Krishna River to local farmlands. The primary objective of the scheme is to provide irrigation water to thousands of acres of parched land and drinking water to local residents by lifting water from the Krishna River. Under the execution of Megha Engineering, the project involves lifting water using two 35-MW pumps at Utkur and two massive 30-MW vertical Francis turbine pumps at Perapalli. Work on the project has been accelerated. Chief Minister Revanth Reddy has set clear deadlines for officials: the first phase of work is to be completed by December 2027, and the entire project by October 2028, ensuring water supply to the farmers. With the completion of these two projects, grand plans are being implemented—under the leadership of Chief Minister Revanth Reddy and the supervision of Tirupati Reddy—to transform the Kodangal constituency into an industrial hub, while simultaneously fostering its spiritual significance (cente red around the "temple"). A foundation has been laid for a new industrial revolution in this historically backward, agriculture-dependent region, with the aim of creating employment opportunities for the youth and women.

**Multipurpose Industrial Park**

The Telangana Industrial Infrastructure Corporation (TGIIC) is establishing a massive multipurpose industrial park spanning approximately 850 acres across the villages of Lagacharla, Hakeempet, and Polepally in the Kodangal constituency. The government has initially allocated ¹ 210 crore for the development of internal roads, uninterrupted power and water supply, and waste treatment plants within the park. It is estimated that this industrial park will generate direct employment for around 8,300 people and indirect employment for another 2,800. Priority for employment will be given to the youth from local villages. Rather than being restricted to a single sector, the park will serve as a hub for diverse, pollution-free manufacturing industries. Facilities such as automobile component manufacturing units and steel rolling mills are set to be established. Dairy plants and food processing industries will be set up to procure and process milk and agricultural produce from local farmers. Additionally, plants for ceramics, glass manufacturing, AAC bricks, textiles (garment industry), and lead-acid batteries are planned. Permissions are also being granted for select pharmaceutical units that comply with environmental regulations and pose no harm to the environment. Work has commenced on establishing a massive cement industry in the Kodangal area, leveraging local limestone reserves to generate large-scale employment for the local youth. Prominent industrial groups from across the country are coming forward to invest here.

**Boost to Transport and Connectivity**

Infrastructure is being rapidly developed to transform the Kodangal region into an industry-friendly zone. A major road is being constructed to provide direct connectivity between Shamshabad International Airport and the Kodangal industrial area. Work on the Vikarabad-Krishna railway line has been accelerated, which will facilitate the easier transport of industrial raw materials and finished products. As Chief Minister Revanth Reddy himself has stated, the expansion of these massive industrial and transport corridors aims to develop Kodangal into a model industrial hub—akin to "Telanga na's Noida"—in the future.

**Social Service Initiatives**

Beyond overseeing government programs in the Kodangal constituency, Anumula Tirupati Reddy has undertaken numerous significant service initiatives at both personal and social levels. He donated valuable land owned by his family for the establishment of a much-needed govern ment bus depot in the Kodangal constitu ency headquarters, as well as for the construction of local government school and degree college buildings. He provides substantial financial assistance from his own funds to destitute families in the constituency, to those suffering from illnesses who cannot afford medical treatment, and for the marriages of girls from impoverished families. Hundreds of people and Congress party workers regularly visit his residence in Kodangal to share their grievances. He has personally arranged for free daily meals for everyone visiting the location, ensuring the process is hassle-free. To facilitate the work of local Anganwadi teachers—who monitor the health of children and pregnant women in rural areas—he purchased and distributed smartphones at his own expense. He is taking the initiative to provide better marketing opportunities for handicrafts made by rural women to help them achieve financial independence, as well as arranging necessary amenities for women's group centers. He also organizes free mega health camps for residents of backward villages in collaboration with doctors from prominent corporate hospitals in Hyderabad; these camps provide not only free medical check-ups but also free distribution of medicines.

**Infrastructure Development in the Constituency**

Anumula Tirupati Reddy is continuously monitoring—at the ground level—the creation of infrastructure and the ongoing construction of *Kalyana Vedikas* (community wedding halls) across the villages of the Kodangal constituency. The government has allocated special funds to enable poor and middle-class families in rural areas to conduct auspicious events—such as weddings and other celebrations—locally at low cost or for free, rather than incurring heavy expenses at private function halls. Plans have been finalized to construct a modern community hall or Kalyana Vedika in every mandal and major village. Additionally, a large central Kalyana Mandapam (wedding hall) equipped with state-of-the-art facilities for devotees is being established within the premises of the Sri Mahalakshmi Venkateswara Swamy temple in Kodangal, which is currently undergoing reconstruction. Funds have also been sanctioned for the construction of dedicated community buildings for various social groups—including SC, ST, BC, minority, and other backward caste communities—to host their meetings and cultural programs. This initiative ensures that rural communities have their own dedicated venues for such events.

**Village-wise Development Works**

The government has accelerated efforts to bring underdeveloped villages and tribal tandas (settlements) across the mandals onto the path of development. Chief Minister Revanth Reddy has directed that road connectivity be provided to every village and tribal tanda within the constituency. In line with this directive, Tirupati Reddy is overseeing the works related to internal CC (cement concrete) roads and BT (blacktop/ asphalt) roads connecting major villages. ...is personally supervising the work. Within the limits of this municipal center, the construction of the Government Degree College building and the new Social Welfare Residential School has reached the final stages. Regarding the "Young India Integrated Residential School," nursing and paramedical colleges, and the 430-bed hospital being built in the Hakimpet area, efforts are underway to modernize water storage facilities and drainage systems in the surrounding villages. Plans have been formulated to convert local tanks and streams in rural areas into mini check-dams. This initiative aims to fill local village tanks with water supplied via the Narayanpet-Kodangal Lift Irrigation Scheme, thereby raising groundwater levels. While ensuring the supply of safe drinking water to every village through 'Mission Bhagiratha,' regular reviews are conducted with local officials to improve sanitation. Thus, continuous efforts are being made to make the villages of Kodangal self-sufficient not only in terms of basic infrastructure—such as roads, water, and electricity—but also regarding social amenities like community halls.

**Respect for the Law**

The incident involving the HYDRAA notices issued to Anumula Tirupati Reddy clearly demonstrated his respect for the law and his commitment to abiding by legal regulations. HYDRAA—the agency established by the government with the ambitious mandate of protecting lakes and storm-water drains (nalas) in Hyderabad and removing encroachments... Notices were issued to Anumula Tirupati Reddy regarding his residence in Amar Society, Madhapur, due to suspicions that the property might fall within the buffer zone or Full Tank Level (FTL) limits. Despite the fact that his younger brother is the State Chief Minister (Revanth Reddy), Tirupati Reddy did not exert any political influence or pressure. Upon receiving the notice, he responded lawfully and cooperated fully with the official inquiry. Publicly addressing the issue, he stated, "The law is the same for everyone; no one is exempt from it. If the official inquiry reveals that my house violates regulations—such as being located in the FTL or buffer zone—I have no objection to its demolition. I will personally cooperate with the process." He clarified that he had not acquired the property recently; rather, he had purchased it in 2015—during the tenure of the previous government—only after verifying all necessary government approvals and registration documents. He demonstrated his integrity by presenting all these documents to the officials. Chief Minister Revanth Reddy also responded to the matter, declaring, "When it comes to illegal constructions, the law will take its course, regardless of whether the person involved is my own younger brother or elder brother." Many praised Tirupati Reddy for respecting the law and agreeing to the inquiry, despite his position as the Chief Minister's brother.

**Support for Family Businesses**

Anumula Tirupati Reddy manages the family businesses associated with Anumula Tirupati Reddy, standing as a pillar of support for both his elder brother and the family. Eschewing the pursuit of political office from the very beginning, he has excelled as a successful entrepreneur in real estate and other sectors, expanding the businesses through his own hard work. Throughout Revanth Reddy's journey—from his student days to his current position as Chief Minister—Tirupati Reddy has remained a steadfast source of financial and emotional support amidst the many political ups and downs and challenges faced. Despite his younger brother becoming the Chief Minister, Tirupati Reddy has never sought government posts or legislative seats (MLA/MLC). Operating from behind the scenes, he has focused solely on supporting Revanth Reddy's political rise and the success of the Congress party. During the recent Assembly elections, he personally oversaw the campaign, coordination, and strategy implementation in the Kodangal constituency, playing a pivotal role in Revanth Reddy's victory by a massive margin. To enable Revanth Reddy to dedicate his full time to state-level politics and party affairs, Tirupati Reddy shoulders the responsibility of managing family matters and constituency-related duties. Thus, while fulfilling his obligations as a businessman, Tirupati Reddy stands as a strong foundation of support for both his family and Chief Minister Revanth Reddy.

**Political Affairs**

Tirupati Reddy is continuously reviewing the progress of works in Kodangal, the Chief Minister's constituency. He personally lays the foundation stones for development projects worth approximately ¹ 40 crore—aimed at improving infrastructure, roads, and drainage systems—and ensures their speedy completion on the ground. Serving as the constituency in-charge, he coordinates with local officials to ensure the flawless execution of official duties and welfare programs. He is actively working to further strengthen the Congress party at the grassroots level in Kodangal, fostering coordination between veteran and new party cadres and bolstering the organization ahead of local body elections. He counters criticisms raised by the opposition (BRS)—such as those regarding land acquisition and development issues in Lagacharla—at the grassroots level and effectively communicates Chief Minister Revanth Reddy's stance to the public. Chief Minister Revanth Reddy himself put an end to speculation within political circles regarding Tirupati Reddy's role; he publicly clarified that he had entrusted the constituency's responsibilities to his brother and that Tirupati Reddy has full authority to address public grievances whenever the CM is unavailable. This has further solidified Tirupati Reddy's position in Kodangal politics. Anumula Tirupati Reddy is actively receiving representations from the public at the grassroots level regarding long-pending issues concerning '22A' lands (government/prohibited list) and other land-related problems faced by local farmers, and are bringing these matters to the government's attention. Overall, amidst current political developments, he is acting as a strong political and administrative bridge in the Kodangal constituency while formulating strategies essential for the Congress party's success in the upcoming local elections.

# 6 గ్యారెంటీలు.. 420 హామీలు గాలికొదిలిన రేవంత్ రెడ్డి

**కేంద్ర ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు: రచ్చ శ్రీనివాస్**



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టకుండా, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

**హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం....** అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని రచ్చ శ్రీనివాస్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన 420 హామీలలో ఎన్ని హామీలు పూర్తిగా అమలయ్యాయో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

**రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు సరికాదు....** రాజ్యాంగబద్ధమైన సంస్థలు తమ నిబంధనల ప్రకారం నిర్వహించే ప్రక్రియలపై అనవసర ఆరోపణలు చేయడం సముచితం కాదని అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు, అనుమానాలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

**మతపరమైన అంశాలను రాజకీయాలకు వాడొద్దు....** మతపరమైన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా అన్ని వర్గాల మనోభావాలను గౌరవించాలని రచ్చ శ్రీనివాస్ సూచించారు. శ్రీరాముడు, శివుడు వంటి ఆధ్యాత్మిక అంశాలపై రాజకీయ వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను మానుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం కంటే ముందుగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని రచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైతే ప్రజలే తగిన విధంగా స్పందిస్తారని ఆయన హెచ్చరించారు.రచ్చ శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ (BJP), తెలంగాణ.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - సీఐ సతీష్

**రంగాపూర్ లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు...**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని చిట్యాల సీఐ సతీష్ సూచించారు. మొగుళ్లపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో బుధవారం చిట్యాల సీఐ సతీష్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్, టేకుమట్ల ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొని గ్రామంలో ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ సతీష్ మాట్లాడుతూ, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్ బుక్ లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు అధికారులమని, పోలీసులమని ఫోన్ చేసి ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ మోసాలకు గురైతే భయపడవద్దని, వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు.

# గౌతాపూర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**బాలానగర్, నేటిధాత్రి:** జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం గౌతాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 2వ వార్డులో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ తాళ్ల ప్రకాష్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ పెద్దోని యాదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, 1వ వార్డు సభ్యుడు బర్రె రాజు, 2వ వార్డు సభ్యురాలు బర్రె శ్యామల రామకృష్ణ, 7వ వార్డు సభ్యుడు పెద్దోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర మక్కా యాత్రకు బయలుదేరిన యాత్రికుల బృందం



**శంషాబాద్, నేటిధాత్రి:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పవిత్ర ఉమ్రా యాత్రకు యాత్రికుల బృందం బయలుదేరింది..అల్-మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 50 మంది యాత్రికులు మక్కా, మదీనా పర్యటనకు పయనమయ్యారు..తాండూరు, వికారాబాద్, కర్నూలు, వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన యాత్రికులు ఈ బృందంలో ఉన్నారు..సెప్టెంబర్ 30న ప్రారంభమైన యాత్రలో భాగంగా ముందుగా మదీనా మునవ్వరకు చేరుకుని ఏడు రోజులపాటు బస చేయనున్నారు..మస్జిద్-ఎ-ఖుబా, సప్త మసీదులు, జంగ్-ఎ-ఉహద్ తదితర పవిత్ర ప్రదేశాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు, జియారత్‌లు నిర్వహించనున్నారు..అనంతరం మక్కా ముకర్రమాకు చేరుకుని ఏడు రోజులపాటు పవిత్ర స్థలాలను దర్శించుకోనున్నారు..జోరానా మసీదు నుంచి ఉమ్రా నిర్వహించడంతో పాటు.. అరఫా, ముస్దలిఫా, మికాత్ ప్రాంతాలను సందర్శించనున్నారు..తాయిఫ్ పర్యటనలో భాగంగా మిఖాత్ ఖర్నే మనాజిల్, బనూ సాద్ తదితర చారిత్రక ప్రదేశాలను కూడా దర్శించుకోనున్నారు.. అలాగే మైదాన్-ఎ-బద్ర్, బీర్-ఎ-రోహా, బీర్-ఎ-షిఫా, జబ్లే మలాయికా వంటి పవిత్ర ప్రదేశాలను సందర్శించనున్నారు..పవిత్ర మక్కా, మదీనాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని యాత్రికులు తెలిపారు..ఉమ్రా యాత్రకు అవసరమైన ఏర్పాట్లు చేయడంతో పాటు.. వీసా ప్రక్రియలో సహకరించిన అల్-మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులకు యాత్రికులు కృతజ్ఞతలు తెలిపారు..పవిత్ర ఉమ్రా యాత్రను పూర్తి చేసుకుని అక్టోబర్ 14 న యాత్రికులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు..దైవచింతనతో పవిత్ర యాత్రకు బయలుదేరిన 50 మంది యాత్రికులతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# డివైడర్ల మధ్య పిచ్చి మొక్కల తిష్ట

**పరకాల-పెద్దరాజీపేట వరకు నిర్వహణ గాలికి....**

**కళ్లకు కడుతున్న అధికారుల నిర్లక్ష్యం...**



**పరకాల, నేటిధాత్రి:** పట్టణ ప్రధాన రహదారుల నిర్వహణపై అధికారులు ఎంతవేర దృష్టి సారిస్తున్నారో పరకాల,పెద్దరాజీపేట రహదారి పరిస్థితి కళ్లకు కడుతోంది.పరకాల నుంచి పెద్దరాజీపేట వరకు రహదారి డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చెట్లను తలపిస్తున్నాయి.పలు చోట్ల డివైడర్లు పూర్తిగా మొక్కలతో నిండిపోయినా వాటిని తొలగించే చర్యలు కనిపించకపోవడంతో అధికారుల నిర్వహణ తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన మార్గంలో డివైడర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల కురిసిన వర్షాలతో పిచ్చి మొక్కలు మరింత ఏపుగా పెరిగాయి.అయినప్పటికీ వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టకపోవడంతో రహదారి పరిసరాలు నిర్వహణ లేకుండా కనిపిస్తున్నాయి.పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రధాన రహదారుల సుందరీకరణకు అధికారులు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.డివైడర్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి,చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన అవసరం ఉంది.అయితే నెలల తరబడి నిర్వహణ చర్యలు చేపట్టకపోవడంతో డివైడర్లు పిచ్చి మొక్కలకు నిలయాలుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి....** పరకాల నుంచి పెద్దరాజీపేట వరకు రహదారి డివైడర్లను పూర్తిస్థాయిలో పరిశీలించి ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఒక్కసారి శుభ్రం చేసి చేతులు దులుపుకోకుండా డివైడర్ల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి క్రమం తప్పకుండా శుభ్రం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

# చంద్రన్న "సంకల్పం" పేదలకులిపట్టాభిషేకం "



**డెస్క్, నేటిధాత్రి:** ప్రజా సంక్షేమ చరిత్రలోనూ మరో సువర్ణాధ్యాయం లిఖించబడింది కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పథకాలను అమలు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పానికి నిదర్శనం. తక్షణ రాజకీయ లాభాలు లేదా ఓట్ల కోసం కాకుండా, రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పేద ప్రజలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టాలన్నది చంద్రబాబు నాయుడు సంకల్పం. ఆ సంకల్పాన్ని నిజం చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. చంద్రబాబు నాయుడు సంకల్ప బలం రాష్ట్ర భవిష్యత్తును మార్చేసిందనడం లో సందేహమే లేదు. రాజకీయ నాయకుడి సంకల్పం స్వార్ధంతో కూడుకున్నదైతే వ్యవస్థ నాశనమవుతుందనడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ చక్కని ఉదాహరణగా చెప్పాలి.. అదే సమాజ శ్రేయస్సు కోసం అయితే ఆ రాష్ట్రం చరిత్రలో నిలిచిపోతుందనడానికి చంద్రబాబు నాయుడు అందుకు తార్కాణం.ఉపాధికి ఊపిరి ఆయన.. యువ రక్తానికి ఆదర్శం ఆయన..పేదోడి గుండెల్లో నిలిచిన ఆత్మీయ బంధువు చంద్రబాబు నాయుడు. నిన్న విశాఖపట్నం.. నేడు విజయవాడ లోని పేద ప్రజలు ఎన్నాళ్లో వేచిన ఉదయాన వారి చిరకాల స్వప్నాన్ని చంద్రన్న సాకారం చేస్తుండడంతో వారి ఆనందానికి అవధుల్లేవు. 2024ఎన్నికల్లో ఓటు వేసిన వేలాది కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆస్తి హక్కును కల్పించడం చారిత్రక ఘట్టంగా అభివర్ణించవచ్చు. పదిహేనేళ్ల ఎదురుచూపులు ఫలించాయి. ఒక్క ఇంటి పట్టాతో పేదల జీవితాలు మారిపోయాయి. ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే. దేశంలో ఏ నాయకుడూ చేయలేనిది సీఎం చంద్రబాబు గారు చేసి చూపించి మహిళలకు పెద్దన్న గా నిలిచారు చంద్రన్న. దశాబ్దాలుగా సొంతింటి హక్కుల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల జీవితాల్లో సరికొత్త వెలుగులను కూటమి ప్రభుత్వం నింపుతున్నది. పేదల కళ్లను ఆనందబాష్పాలతో నింపుతూ, వారి కలలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమాన్ని నిర్వహించి 28,445 పేదలకు పట్టాలతో పాటు ఆస్తి యాజమాన్య బదిలీ పత్రాలను చంద్రబాబు అందించారు. అదే స్ఫూర్తితో ఈ నెల 30న విజయవాడ నగరంలోని 24,057 పేదలకు పట్టాభిషేకం చేయడం అపూర్వ ఘట్టం. విజయవాడలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన అజెండాగా మారుతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ చరమగీతం పాడి సరికొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల క్రితం అందించిన ఎన్టీఆర్ పట్టాలకు చట్టబద్ధత కల్పిస్తూ, వాటిపై లబ్దిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను కట్టబెడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు రూ. 9,800 కోట్ల విలువైన 617 ఎకరాల భూమిపై పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధికారం లభించనుంది. దీనివల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ. 40 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు లబ్ది చేకూరనుంది. పట్టాభిషేకంలో లబ్దిపొందే వారిలో బడుగు బలహీనవర్గాలవారే కావడం విశేషం. ఈ పట్టాల పంపిణీ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు, కృష్ణా జిల్లాలోని గన్నవరం సహా మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీలు 12,093, ఓసీలు 6,130, ఎస్సీలు 4,546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నాయి. గత ప్రభుత్వాల కాలంలో కేవలం హామీలకే పరిమితమైన విజయవాడ ఇళ్ల స్థలాల సమస్యకు చంద్రబాబు నాయుడు పక్కా వ్యూహంతో ముగింపు పలికారు. ఈ నెల 30న జరగబోయే భారీ బహిరంగ సభలో ఏకంగా 24,057 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను సీఎం చంద్రబాబు స్వహస్తాలతో అందజేయనున్నారు. దశాబ్దాలుగా ఎంతోమంది ముఖ్యమంత్రులు మారినా, ఎన్నో ఎన్నికలు వచ్చినా పరిష్కారం కాని ఈ సుదీర్ఘ నిరీక్షణకు కూటమి ప్రభుత్వం కేవలం కొద్ది నెలల పాలనలోనే చరమగీతం పాడటం విశేషం. తాము నివసిస్తున్న స్థలాలపై తమకు హక్కులు లేక, ఎప్పుడు ఏ ముప్పు వస్తుందోనని భయపడుతూ బతికిన విజయవాడ పేదలకు ఇది నిజంగా పండుగ. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదల ఇళ్ల స్థలాల పేరుతో జరిగిన రాజకీయాన్ని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇస్తున్న పట్టాలను పరిశీలిస్తే స్పష్టమైన తేడా కనిపిస్తున్నది.. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సెంటు భూమి పేరుతో ఊళ్లకు మైళ్ల దూరంలో, కొండల్లో, గుట్టల్లో, లోతట్టు ప్రాంతాల్లో కేవలం 'కాగితాలు' ఇచ్చి చేతులు దులుపుకుంది. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం పేదలు దశాబ్దాలుగా ఎక్కడైతే నివాసం ఉంటున్నారో, ఆ విలువైన నగర ప్రాంతాల్లోనే వారికి సంపూర్ణ యాజమాన్య హక్కులతో కూడిన శాశ్వత పట్టాలను ఇస్తూ పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. 40 ఏళ్ల క్రితమే పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలనే గొప్ప ఆలోచనతో స్వర్గీయ ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. అదే స్ఫూర్తితో మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది ఇన్నాళ్లూ తాము ఉంటున్న స్థలాలపై ఎలాంటి వివాదాలు, భయాలు లేకుండా శాశ్వత హక్కులు దక్కడంతో లబ్ధిదారుల్లో అపరిమితమైన ఉత్సాహం, ఆనందం వ్యక్తమవుతున్నాయి. ప్రజలు ఇచ్చిన అధికారంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు ఒక్కో ఇటుకా పేరుస్తున్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు.. భయం నుంచి భరోసా వైపు.. నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తు న్నారు ఇది పట్టాల పంపిణీ మాత్రమే కాదు.. పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం. హక్కులకు, పిల్లల భవిష్యత్తుకు పట్టాభిషేకం. వాసంశెట్టి సుభాష్ కార్మికశాఖమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

# ఉగ్రవాదంపై భారత్ వ్యూహం:

**2015 మయన్మార్ ఆపరేషన్ నుంచి 2025 ఆపరేషన్ సింధూర్ వరకు..**

**సరిహద్దు దాటి ఉగ్రవాదానికి సమాధానం ఇచ్చే విధానంలో మార్పు...**

**దశాబ్దంలో మారిన ప్రతిస్పందన...**



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో గత దశాబ్ద కాలంలో భారత్ అనుసరించిన విధానంలో గణనీయమైన మార్పు కనిపించింది. దౌత్యపరమైన నిరసనలు, రాజకీయ చర్యలకే పరిమితమయ్యే విధానం నుంచి అవసరమైన సందర్భాల్లో సైనిక చర్యను కూడా ప్రత్యక్ష ప్రతిస్పందనగా ఉపయోగించే దిశగా వ్యూహం మారింది. 2015లో మయన్మార్‌లో జరిగిన ఆపరేషన్ నుంచి 2016లో నియంత్రణ రేఖ వెంబడి సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ వైమానిక దాడి, 2025లో ఆపరేషన్ సింధూర్ వరకు ఈ మార్పు వివిధ దశల్లో కనిపించింది. 2016 సెప్టెంబర్ 28-29 రాత్రి నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్‌కు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ 2026 సెప్టెంబర్ 27న 'మన్ కీ బాత్'లో ఆ ఘటనను




గుర్తుచేశారు. ఉగ్రవాదంపై భారత్ తీసుకున్న నిర్ణయాత్మక చర్యగా ఆ ఆపరేషన్‌ను ఆయన ప్రస్తావించారు. దేశ ఉగ్రవాద వ్యతిరేక విధానంలో అది ఒక కొత్త దశకు నాంది పలికిందని ప్రభుత్వం చెబుతోంది. గత దశాబ్దంలో ఉగ్రవాద ఘటనల సంఖ్య తగ్గిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రస్తావించిన గణాంకాల ప్రకారం, 2004-2014 మధ్య దేశంలో 7,217 ఉగ్రవాద ఘటనలు నమోదుకాగా, 2014-2024 మధ్య ఈ సంఖ్య 2,242కు తగ్గింది. అదే సమయంలో మొత్తం మరణాలు 70 శాతం, పౌరుల మరణాలు 81 శాతం, భద్రతా సిబ్బంది మరణాలు 50 శాతం తగ్గినట్లు ప్రభుత్వం తెలిపింది. జమ్మూ కశ్మీర్‌లోనూ ఇదే ధోరణి కనిపించిందని కేంద్రం పేర్కొంది. 2004-2014 మధ్య అక్కడ 1,769 మంది పౌరులు ఉగ్రవాద హింసలో మరణించగా, 2014-2024 మధ్య ఈ సంఖ్య 344కు తగ్గింది. హింసాత్మక ఘటనలు కూడా 16,463 నుంచి 7,744కు తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మయన్మార్‌తో ప్రారంభమైన మార్పు భారత్ ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో సరిహద్దు దాటి నిర్వహించిన తొలి ప్రధాన ఆపరేషన్లలో 2015 మయన్మార్ ఆపరేషన్ ఒకటి. 2015 జూన్‌లో మణిపూర్‌లోని చాండెల్ ప్రాంతంలో జరిగిన అంబుష్‌లో 18 మంది భారత సైనికులు మరణించారు. ఈ దాడికి ప్రతిస్పందనగా జూన్ 9న భారత ప్రత్యేక దళాలు మయన్మార్ సరిహద్దు దాటి ఉగ్రవాద శిబిరాలపై దాడి చేశాయి. ఆ ఆపరేషన్‌ను కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించింది. ఈ ఘటన తర్వాత భారత్ తన భద్రతా విధానంలో సరిహద్దుల పరిమితిని దాటి ఉగ్రవాద ముప్పును ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రదర్శించిందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఉరీ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ 2016 సెప్టెంబర్‌లో జమ్మూ కశ్మీర్‌లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై జరిగిన దాడిలో 19 మంది సైనికులు మరణించారు. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28-29 రాత్రి భారత ప్రత్యేక దళాలు నియంత్రణ రేఖ దాటి ఉగ్రవాదుల లాంచ్‌ప్యాడ్లపై దాడులు నిర్వహించాయి. మరుసటి రోజు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ దేశ ప్రజలకు ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. నియంత్రణ రేఖ దాటి నిర్వహించిన ఈ చర్యను ప్రభుత్వం ఉగ్రవాదానికి ప్రత్యక్ష ప్రతిస్పందనగా వివరించింది. అయితే 2016 సర్జికల్ స్ట్రైక్స్ తర్వాత ఆపరేషన్‌కు సంబంధించిన ఆధారాలు, నష్టం, ఫలితాలపై రాజకీయ చర్చ కూడా జరిగింది. ప్రతిపక్ష నేతలు కొన్ని అంశాలపై ప్రశ్నలు లేవనెత్తగా, ప్రభుత్వం మాత్రం దేశ భద్రత దృష్ట్యా తీసుకున్న అవసరమైన చర్యగా ఆపరేషన్‌ను సమర్థించింది. బాలాకోట్‌తో మరో ముందడుగు 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మరణించారు. దీనికి ప్రతిస్పందనగా ఫిబ్రవరి 26న భారత వైమానిక దళం పాకిస్థాన్‌లోని బాలాకోట్ ప్రాంతంలో జైషే మహ్మద్ శిక్షణ శిబిరంగా భారత్ పేర్కొన్న ప్రాంతంపై వైమానిక దాడి చేసింది. 2016లో ప్రత్యేక దళాలు నియంత్రణ రేఖ దాటి చేసిన దాడితో పోలిస్తే 2019 చర్య మరింత దూరం వెళ్లిన వైమానిక ఆపరేషన్‌గా నిలిచింది. దీంతో ఉగ్రవాదానికి ప్రతిస్పందించే విషయంలో






భారత్ సైనిక సామర్థ్యాన్ని వివిధ మార్గాల్లో ఉపయోగించేందుకు సిద్ధంగా ఉందనే సందేశాన్ని ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఆపరేషన్ కూడా రాజకీయంగా చర్చకు దారితీసింది. దాడి ప్రభావం, నష్టం, ఆధారాలపై వివిధ రాజకీయ వర్గాలు ప్రశ్నలు లేవనెత్తగా, ప్రభుత్వం మాత్రం ఉగ్రవాద మౌలిక వసతులపై చర్య తీసుకున్నట్లు పేర్కొంది. పహల్గామ్ తర్వాత ఆపరేషన్ సింధూర్ 2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఈ ఘటన తర్వాత భారత్ చేపట్టిన చర్యలకు 'ఆపరేషన్ సింధూర్' అనే పేరు పెట్టింది. 2025 మే 7న భారత్ పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద మౌలిక వసతులపై దాడులు నిర్వహించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రారంభ దశలో 24 క్షిపణి దాడులను 25 నిమిషాల వ్యవధిలో నిర్వహించినట్లు, జైషే మహ్మద్‌కు చెందిన బహావల్పూర్ కేంద్రం, లష్కరే తోయిబాకు చెందిన మురీద్కే కేంద్రం సహా తొమ్మిది ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.ప్రారంభ దాడుల్లో పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదని కూడా కేంద్రం పేర్కొంది. అయితే ఆ తర్వాత పాకిస్థాన్ సైనిక ప్రతిస్పందన నేపథ్యంలో భారత్ తన ఆపరేషన్‌ను విస్తరించింది. నూర్ ఖాన్, రఫీకీ, సర్గోధా, జాకోబాబాద్ తదితర 11 పాకిస్థాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ చర్యను ప్రభుత్వం పరిమితమైన, కొలిచిన ప్రతిస్పందనగా వివరించింది. మొదట ఉగ్రవాద మౌలిక వసతులనే లక్ష్యంగా చేసుకున్నామని, అనంతరం పాకిస్థాన్ సైనిక చర్యకు ప్రతిస్పందనగా సైనిక స్థావరాలపై దాడులు చేశామని పేర్కొంది. సైనిక చర్యతో పాటు దౌత్య వ్యూహం ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్ కేవలం సైనిక చర్యకే పరిమితం కాలేదు. సింధు జల ఒప్పందాన్ని నిలిపివేసే నిర్ణయం తీసుకోవడం ద్వారా దౌత్య, వ్యూహాత్మక రంగాల్లోనూ ఒత్తిడి పెంచే విధానాన్ని అవలంబించింది. 2025 మే 12న ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదంపై భారత్ అనుసరించబోయే విధానానికి సంబంధించి మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించారు. ఉగ్రవాదానికి ఎప్పుడు, ఎలా ప్రతిస్పందించాలో భారత్ స్వయంగా నిర్ణయించుకుంటుందని, అణు బెదిరింపులను అంగీకరించబోమని, ఉగ్రవాదులకు మరియు వారికి మద్దతు ఇచ్చే రాష్ట్రాలకు మధ్య తేడా చూపబోమని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ ముగిసిందని కాకుండా 'పాజ్' చేశామని ప్రభుత్వం పేర్కొంది. అంటే భవిష్యత్ పరిస్థితులకు అనుగుణంగా చర్యలకు అవకాశం ఉంచిన విధానంగా దీనిని ప్రభుత్వం వివరిస్తోంది. నాలుగు దశలు.. ఒక మారుతున్న వ్యూహం 2015 నుంచి 2025 వరకు జరిగిన ప్రధాన ఆపరేషన్లను పరిశీలిస్తే భారత్ ప్రతిస్పందనలో విస్తృతి పెరిగినట్లు కనిపిస్తుంది. 2015లో మయన్మార్‌లో ప్రత్యేక దళాల ఆపరేషన్, 2016లో నియంత్రణ రేఖ దాటి సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ వైమానిక దాడి, 2025లో ఆపరేషన్ సింధూర్ రూపంలో బహుముఖ చర్యలు చోటుచేసుకున్నాయి. ఇక భవిష్యత్‌లో ఈ విధానాన్ని కొనసాగించాలంటే దేశీయంగా అభివృద్ధి చేసిన వైమానిక రక్షణ వ్యవస్థలు, ఖచ్చితమైన దాడి సామర్థ్యాలు, మూడు సైనిక విభాగాల మధ్య సమన్వయం, అంతర్జాతీయ భాగస్వాములతో దౌత్య సహకారం కీలకంగా మారనున్నాయి. ఆపరేషన్ సింధూర్ అనంతరం భారత్ పలు దేశాలకు అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపి తన వైఖరిని వివరించింది. ఉగ్రవాదంపై భారత వైఖరిని అంతర్జాతీయ స్థాయిలో వివరించడంలో ఈ దౌత్య కార్యక్రమాన్ని ప్రభుత్వం విస్తృత జాతీయ ప్రయత్నంగా పేర్కొంది. మొత్తంగా చూస్తే, గత దశాబ్దంలో భారత్ ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విధానంలో ఒక ముఖ్యమైన మార్పు చోటుచేసుకుంది. దాడులు జరిగిన తర్వాత కేవలం నిరసన వ్యక్తం చేయడం లేదా దౌత్యపరమైన చర్యలకు పరిమితం కాకుండా, అవసరమైన సందర్భాల్లో సైనిక, దౌత్య, వ్యూహాత్మక చర్యలను కలిపి ఉపయోగించే విధానం ముందుకు వచ్చింది. 2015 నుంచి 2025 వరకు జరిగిన నాలుగు ప్రధాన ఆపరేషన్లు ఈ మార్పుకు ప్రతీకలుగా నిలిచాయి. భారత్ ప్రకటించిన విధానంలో ప్రధాన సందేశం ఒక్కటే---సరిహద్దు దాటి జరిగే ఉగ్రవాదానికి ప్రతిస్పందన ఎప్పుడు, ఎక్కడ, ఏ రూపంలో ఉండాలన్న నిర్ణయాన్ని భారత్ స్వయంగా తీసుకోవాలనే దిశగా తన వ్యూహాన్ని రూపొందించుకోవడం.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో గుట్టలు మాయం.



**సిపిఐ ఎంఎల్ఏ లివర్వేషన్ జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్.**

**చిట్యాల, నేటిధాత్రి:** భూపాలపల్లి జయశంకర్ జిల్లా చిట్యాల మండలంలోని నవాపేట శివారులోని గుట్ట గ్రీన్ ఫీల్డ్ హైవే పేరట అనుమతులు తీసుకున్నామని చెప్పేసి తీసుకున్నది గోరంత తీసేది కొండంత ఆయన స్థానిక తహసిల్దార్ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు, అని తక్షణమే స్థానిక తహసీల్దారును సస్పెండ్ చేయాలని డిమాండ్, 40 ఎకరాల వెడల్పుతో గుట్ట చుట్టూ తవ్వుతూ అక్రమంగా మొరాన్ని తీస్తూ గుట్టను లూటీ చేస్తున్న పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్ జిల్లా మైనింగ్ అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వలన రైతులకు ఉపయోగం లేదని తక్షణమే మట్టి తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేస్తా ఉన్నాం .అన్నారు,ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంబాల అశ్వద్ధామ సంగీ రాజు అంజయ్య అనిల్ పాల్గొన్నారు.

# హరీష్‌రావును కలిసిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీష్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకున్న ఉద్యమ జ్ఞాపకాలను, ప్రత్యేక అనుబంధాన్ని హరీష్ రావు గుర్తుచేసుకున్నారు. అనంతరం స్వప్న కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి నర్సంపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆ సమావేశంలో సమగ్రంగా సమీక్షిస్తామని వెల్లడించారు.

# ఎల్ నీనో ప్రభావంతో నీటి ఎద్దడి ప్రమాదం

▶▶గ్రామ సభలు ఉపాధి పనులపై అధికారులకు అవగాహన సదస్సు...
▶▶ఉపాధి నిధులతో చెక్‌డ్యామ్‌లు, ఊటకుంటల నిర్మాణం...
▶▶ముందస్తు ప్రణాళికతో నీటిని ఒడిసిపట్టాలి...
▶▶గ్రామ సభల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపు...
▶▶దుగ్గొండి ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి...



**దుగ్గొండి, నేటిధాత్రి:** రాబోయే రోజుల్లో ఎల్ నీనో ప్రభావంతో తీవ్ర నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, గ్రామాల్లో ముందస్తు ప్రణాళికలతో నీటి నిల్వలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని దుగ్గొండి ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి సూచించారు. దుగ్గొండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 'వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ – గ్రామీణ్' ( విబి-జిఆర్ఏఎంజి) పథకంపై మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ఎంపిడిఓ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి మాట్లాడుతూ.. ఎల్ నీనో ప్రభావం వల్ల ఈసారి సాధారణం కంటే భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందన్నారు. చలికాలం ప్రభావం తగ్గి, త్వరితగతినే వేసవి తీవ్రత మొదలయ్యే ముప్పు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో ఎదురయ్యే తాగు, సాగునీటి ఎద్దడిని తట్టుకోవాలంటే భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. వర్షపు నీటిని పొదుపుగా వాడుకోవడంతో పాటు నీటి బొట్టు బొట్టునూ ఒడిసిపట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నీటి పొదుపు ఆవశ్యకతపై గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.



▶▶**ఉపాధి పనులతో నీటి నిల్వలు పెంచాలి..** మండలంలోని ప్రతి గ్రామంలో నీటి నిల్వలను పెంచడానికి ఉపాధి హామీ పథకం ఒక గొప్ప అవకాశమని ఎంపీడీవో పేర్కొన్నారు. రాబోయే గ్రామ సభల్లో ఉపాధి హామీ పనులపై క్షుణ్ణంగా చర్చించి, పక్కా ప్రణాళికాబద్ధంగా నీటి నిల్వకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఊటకుంటల తవ్వకం, పాత కాలువల పూడికతీత, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఉపాధి కూలీలకు సైతం పనులు కల్పిస్తూనే, గ్రామానికి శాశ్వత నీటి వనరులు సమకూరేలా ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్, ఈసీ రాజు, సర్పంచులు బండారి రమేష్, వేముల ఇంద్రదేవ్, భాస్కర్, ప్రశాంత్, రమ, పంచాయతీ కార్యదర్శులు రజిని, రాజేష్, రాజులతో పాటు పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట నియోజకవర్గానికి అభివృద్ధి నిధుల వరద

▶▶ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో కోట్ల రూపాయల నిధుల మంజూరి ఆమోదం....





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంక్షేమ, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గానికి అవసరమైన నిధుల మంజూరుకై గురువారం ఆయన హైదరాబాద్‌లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి,ఆర్టీసీ ఎండీ మల్లారెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులను కలసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విజ్ఞప్తులు చేశారు. ఎమ్మెల్యే వినతులపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం, ఆయా శాఖల అధికారులు కోట్లాది రూపాయల నిధుల కేటాయింపునకు ఆమోదం తెలిపారు.

▶▶**రూ. 2.5 కోట్లతో నర్సంపేట మినీ స్టేడియం అభివృద్ధి నిధులు.** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మినీ స్టేడియం రూపురేఖలు మార్చేందుకు రూ. 2.5 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం మంత్రిని కలిసి స్టేడియంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆధునిక జిమ్, ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీహరి, క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా రూ. 2.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

▶▶**ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణానికి రూ. 5 కోట్లు..** నర్సంపేట, నెక్కొండ ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ, పునర్నిర్మాణానికి రూ. 5 కోట్ల నిధులు కేటాయించేందుకు ఆర్టీసీ ఎండీ మల్లారెడ్డి అంగీకారం తెలిపారు. హైదరాబాద్‌లోని ఎండీ చాంబర్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 50 ఏళ్ల క్రితం నిర్మించిన నర్సంపేట బస్టాండ్‌ను ఆధునిక వసతులతో పునర్నిర్మించడంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, అలాగే వరంగల్ నుండి నర్సంపేట మీదుగా పాకాల వరకు 4 లైన్ల రహదారి పనులు జరుగుతున్నందున బస్టాండ్‌ను మరింత విశాలంగా అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన ఎండీ మల్లారెడ్డి, రూ. 5 కోట్లతో పనులకు మంజూరు ఇస్తామని, అతిత్వరలోనే డీపీఆర్ సిద్ధం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, పట్టణ కమిటీ సభ్యులు శాఖల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో 'సేవా సంకల్ప్ అభియాన్' పోటీలు



**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా గురువారం నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'నరేంద్ర మోదీ - నేటి భారతం'పై ప్రతిభ "నరేంద్ర మోదీ - ప్రస్తుత భారతదేశం" అనే అంశంపై విద్యార్థులు తమ ప్రసంగాలను, చిత్రలేఖనంతో విశేషంగా ఆకట్టుకున్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, చంద్రయాన్ విజయాలు, యువతకు లభిస్తున్న అవకాశాలను తమ డ్రాయింగ్ ల ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే దేశ సేవపై దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు నైతిక విలువలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన 9వ తరగతి విద్యార్థిని పాలడుగుల విజ్ఞతకు ప్రథమ బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పాశికంటి రమేష్, నియోజకవర్గ నాయకుడు జూలూరు మనీష్ గౌడ్, పార్లమెంట్ కో-కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంకిస విగ్నేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు విజయ్ సింగ్, నాగేంద్ర బాబు, ముత్యాల శ్రీనివాస్, పోనుగోటి రవీంద్ర చారి, చేను నరేష్, అజీమ్ పాషా, కొండ్రా తరుణ్ సాయి, సంగెపు తేజ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలశీ మల్లికార్జున స్వామి శివుడి పూజలో ఎమ్మెల్యే తూడి



**వనపర్తి, నేటిధాత్రి:** ప్రతినిధి శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివుడి పూజలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి పాల్గొన్నారు వనపర్తి జిల్లా ప్రజలు , ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని శివుడి ని దర్శనము చేనుకున్నారు ఈ సందర్భంగా శివ లింగానికి ప్రత్యేక పూజ లు అభిషేకాలు ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి చేశారు అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి అమ్మ వారిని దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ అధికారులు పూజారులు ఎమ్మెల్యే ను ఆశీర్వదించారు శ్రీశైలం లో ఆర్యవైశ్య సంఘం నేతలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానిం చార ఎమ్మెల్యే వెంట తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు

## ఎన్నికల సంఘం విశ్వసనీయతపై స్పష్టత ఇవ్వాలి



▶▶సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్...

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం సూపర్ బజార్ ఏరియాలో గల యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు కీలక నిర్ణయాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వస్తున్న వార్తలపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, ఎన్నికల డేటా నిర్వహణ వంటి అంశాలపై ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని కోరారు. ఎన్నికల సంఘంపై విశ్వాసం మరింత బలపడేందుకు పారదర్శక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 1న కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసనలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, వనం సత్యనారాయణ, మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య, మామిడి గోపి, ఎగుడ మొండి, నక్క వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు




▶▶కౌన్సిలర్ బౌతు శోభ రాజేష్....

**భూపాలపల్లి, నేటిధాత్రి:** పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తహశీల్దార్, భూపాలపల్లి ఆదేశాల మేరకు బుధవారం సెగ్గంపల్లి గ్రామంలో 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బౌతు శోభ రాజేష్ అధ్యక్షతన పౌరహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బౌతు శోభ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి, తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న గిర్ధవార్ రామస్వామి మాట్లాడుతూ పౌరులు తమ హక్కులను ఎలా వినియోగించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో భూ సమస్యలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని, విద్య ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిపిఓ బండి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వరుణ్, తరుణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు



▶▶ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాలతో కాలనీల్లో పర్యటన....
▶▶డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ....

**హనుమకొండ, నేటిధాత్రి:** ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇన్‌చార్జి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. 60వ డివిజన్ అధ్యక్షుడు నవీన్‌తో కలిసి ఆయన డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మౌలిక వసతులు, ఇతర ప్రజా సమస్యలను డాక్టర్ రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డివిజన్‌లోని సమస్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డాక్టర్ రామకృష్ణ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, శ్రీనివాస్, కమల్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి అభివృద్ధిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం..

పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్....



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశం విషయంలో బీఆర్ఎస్, సీపీఐ నాయకులు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ ఈ నెల 21న 29 అంశాలతో ఎజెండాను రూపొందించి చైర్‌పర్సన్‌కు పంపినట్లు తెలిపారు. అయితే కౌన్సిలర్లకు సమావేశ నోటీసు మాత్రమే అందించారని పేర్కొన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, దీనిపై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల సమక్షంలో చర్చిద్దామని అన్నారు. మున్సిపాలిటీలోని 22 వార్డుల సమస్యలను గుర్తించి, కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కోసం ఎజెండా రూపొందించాలని బీఆర్ఎస్ పాలకవర్గానికి సూచించారు. రాజకీయ విమర్శలకు బదులు ప్రభుత్వం, మంత్రి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మున్సిపల్ వ్యవహారాల్లో అవినీతి, అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, ప్రకాష్ , కట్ల రమేష్,కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, బీమా మల్లేష్, పల్లె శ్రీదేవి, మంతెన మల్లమ్మ, దాముక శిరీష, నాయకులు దాముక రమేష్, బత్తుల వేణు, రామ్ సాయి , తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కోసం ఎమ్మెల్యే ఇంటి బాట పట్టిన కుమారుడు

▶▶వైద్యం అందలేదంటూ ఎమ్మెల్యే ఇంటికి తల్లిని వీల్‌చైర్‌పై తీసుకెళ్లిన కుమారుడు...
▶▶ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోలేదని ఆరోపణ..
▶▶ఆస్పత్రి ఆర్ఎంవో హామీతో తిరిగి ఆస్పత్రికి తరలింపు...



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో తన తల్లికి సరైన వైద్యం అందడం లేదని ఆరోపిస్తూ ఓ కుమారుడు ఆమెను వీల్‌చైర్‌పై కూర్చోబెట్టుకుని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి తీసుకెళ్లిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మందమర్రి మండలం పులిమడుగు గ్రామానికి చెందిన భూక్యా బుజ్జి (55) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుమారుడు భూక్యా రాజ్‌కుమార్ మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అయితే అర్ధరాత్రి సమయంలో ఆస్పత్రి సిబ్బంది తన తల్లిని పట్టించుకోలేదని, చికిత్స అందించాలని కోరినా స్పందించలేదని రాజ్‌కుమార్ ఆరోపించాడు. బెడ్ ఇవ్వాలని కోరినప్పటికీ ఇవ్వలేదని, ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది తనపై దాడి చేశారని కూడా ఆయన ఆరోపించాడు. దీంతో ఆగ్రహం, ఆవేదనకు గురైన రాజ్‌కుమార్ తన తల్లిని అదే వీల్‌చైర్‌పై కూర్చోబెట్టుకుని ప్రభుత్వ ఆస్పత్రి నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసానికి తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ ఆస్పత్రి ఆర్ఎంవో శ్రీధర్ అక్కడికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. తగిన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చి భూక్యా బుజ్జిని తిరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆస్పత్రి యాజమాన్యం స్పందించి,వాస్తవ పరిస్థితులపై విచారణ జరిపి బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖర్గేపై కుల వివక్ష దారుణం

▶▶ఢిల్లీ వేదికగా గర్జించిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ....
▶▶కుల వివక్ష, అణచివేత ధోరణులపై ఆత్మగౌరవ పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడి...



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై జరిగిన కుల వివక్ష, అణచివేత ధోరణులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని చాటేందుకు ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో మంగళవారం ఆత్మగౌరవ సభ నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్ మల్లు రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ నేత ముకుల్ వాస్నిక్, మంత్రులు మునియప్ప, వివేక్, సీతక్క, ఏఐసీసీ నేత కొప్పుల రాజు, ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్రపాల్, ఎస్టీ విభాగం చైర్మన్ బిరియా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. దళిత నేత మల్లికార్జున ఖర్గేపై వివక్షాపూరిత చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి ధోరణులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు, వారి సభ్యత్వాలను రద్దు చేసే వరకు కుల వివక్షకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ఆత్మగౌరవ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం జాతీయ స్థాయి రాజకీయ పరిణామాలు, ఉత్తరాఖండ్‌లో దళితుల పక్షాన అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్ కార్యాచరణపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

▶▶**సేవలను ప్రశంసించిన ముకుల్ వాస్నిక్....** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అందిస్తున్న సేవలను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, యాదాద్రి బోర్డు సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, సుధాకర్ గౌడ్, సూర్యకిరణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం!

▶▶ఎంసీపీఐ(యు)రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ:



**నర్సంపేట, నేటిధాత్రి:** రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు మరియు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నర్సంపేట మండల కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాగసుధ మాట్లాడుతూ.. ప్రస్తుత నిత్యావసర ధరల పెరుగుదల దృష్ట్యా నెలకు రూ. 2,000 పింఛన్‌తో జీవనం గడపడం ఎంతో భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే దసరా కానుకగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 పింఛన్ అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, ఆటో డ్రైవర్లకు రూ. 12,000 చొప్పున ఆర్థిక సహాయం అందించి వారి జీవనానికి భరోసా కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత వైద్యం, ఉపాధి భృతి కల్పించాలి. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ, ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యం, మందులు అందజేయాలన్నారు. విద్యా, వైద్య రంగాలలో ప్రైవేటీకరణను తక్షణమే అడ్డుకోవాలని స్పష్టం చేశారు. అలాగే 60 గజాల ప్రభుత్వ స్థలంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కబ్జాల పాలవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేదలకు ప పంచాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగులకు నెలకు రూ. 5,000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కర్నే సాంబయ్య, ఉప్పుల పద్మ, గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

# బండి రిపేర్‌కు ఇస్తే.. దౌర్జన్యమా?

- డయల్-100కు ఫోన్ చేసినా తన వాదన వినలేదని ఆవేదన
- సర్వీస్ సెంటర్ సిబ్బందిపై యువకుడి ఆరోపణలు
- పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసిన బాధితుడు.
- పార్ట్స్ మార్పు జరిగిందంటూ అనుమానం..






**వరంగల్, నేటిధాత్రి:** గోపాలస్వామి గుడి సమీపంలోని బుర్రా హోండా సర్వీస్ సెంటర్‌లో బండి రిపేర్‌కు ఇచ్చిన ఓ యువకుడికి చేదు అనుభవం ఎదురైనట్లు ఆరోపణలు వెలువడ్డాయి. సీబీజెడ్-200 వాహనాన్ని పది రోజుల క్రితం రిపేర్ కోసం సర్వీస్ సెంటర్‌లో అప్పగించినట్లు యువకుడు తెలిపాడు. స్పేర్‌పార్ట్స్ రావాల్సి ఉందంటూ పది రోజుల పాటు కాలయాపన చేశారని ఆరోపించాడు. చివరకు రూ.5 వేల బిల్లు చెల్లించి వాహనం తీసుకెళ్లాలని సిబ్బంది చెప్పినట్లు పేర్కొన్నాడు. అయితే వాహనాన్ని పరిశీలించగా.. తాను అప్పగించిన సమయంలో ఉన్న కొన్ని పార్ట్స్ కాకుండా వేరే పార్ట్స్ అమర్చినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. దీనిపై మేనేజర్‌ను కలవాలని కోరగా.. మేనేజర్ అందుబాటులో లేరని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోవాలంటూ సిబ్బంది సమాధానం ఇచ్చారని ఆరోపించాడు.



**దాడికి యత్నించారంటూ ఆరోపణ...** విషయంపై ప్రశ్నించగా సిబ్బంది తనపైకి దాడికి వచ్చినట్లు యువకుడు ఆరోపించాడు. దీంతో భయపడి డయల్-100కు ఫోన్ చేసినట్లు తెలిపాడు. పోలీసులు అక్కడికి చేరుకున్నప్పటికీ తన సమస్యను పూర్తిగా వినకుండా తననే మందలించారని ఆరోపించాడు.

**షోరూం ఎదుట తండ్రితో కలిసి ప్రెస్‌మీట్.** ఈ ఘటనపై యువకుడు తన తండ్రితో కలిసి సర్వీస్ సెంటర్ ఎదుట ప్రెస్‌మీట్ నిర్వహించాడు. సర్వీస్ సెంటర్‌లో జరిగిన వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని కోరాడు. సిబ్బంది ప్రవర్తనపై షోరూం యాజమాన్యం స్పందించాలని విజ్ఞప్తి చేశాడు. అయితే వాహనంలోని పార్ట్స్ మార్పు, సిబ్బంది దాడికి యత్నించారన్న ఆరోపణలు తదితర అంశాలపై సర్వీస్ సెంటర్ యాజమాన్యం వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# అక్రమ నిర్మాణాన్ని ఆపండి!

**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ నగరంలోని 14వ డివిజన్ బాలాజీనగర్ 100 ఫీట్ల రోడ్డు జంక్షన్ వద్ద వివాదంలో ఉన్న స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నాయని వెలిగేటి రవికుమార్ సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. స్థలానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తుండటంతో పాటు, నిర్మాణాలు చేపట్టరాదంటూ మున్సిపల్ అధికారులు మధ్యంతర ఆదేశాలు ఇచ్చినప్పటికీ నిర్మాణం కొనసాగుతున్నట్లు ఆయన ఆరోపించారు. మాజీ మహిళా కార్పొరేటర్, ఆమె కుటుంబ సభ్యులు వివాదాస్పద స్థలంలో ఇంటి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని, వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయాలని రవికుమార్ అధికారులను కోరారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు సంబంధిత మున్సిపల్ విభాగానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సకాలంలో స్పందించలేదని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కోర్టు వివాదం, మున్సిపల్ ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో రవికుమార్ ఫిర్యాదు....





## వరుణవి టీ అండ్ బిర్యానీ పాయింట్ ప్రారంభం

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరుణవి టీ అండ్ బిర్యానీ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తౌటం నవీన్ రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ పాల్గొని నూతన వ్యాపార సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా వరుణవి టీ అండ్ బిర్యానీ పాయింట్ ప్రొప్రైటర్ క్యాతరాజు వంశీని అభినందించి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## షానగర్ లో పౌర హక్కుల దినోత్సవం



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం షానగర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించబడ్డాయని కుల మత వర్గ ప్రాంత లింగ భేదాలు లేకుండా పౌరులందరూ సమానమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్, సైన్ల నరసింగం, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, జిపిఓ బాపు దేవ్, ఉపసర్పంచ్ చిరుత అంజయ్య, వార్డు సభ్యులు పర్లపెల్లి సురేష్, పెంటి శంకర్ కొత్త రమ్యకృష్ణ అనిల్, తదితరులు పాల్గొన్నారు

## గీతాంజలి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాం

- చదువుతో పాటు పోషకాహారం ముఖ్యం:విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు...



**నర్సంపేట, నేటిధాత్రి:** విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, వారి శారీరక, మానసిక వికాసానికి పోషకాహారం ఎంతో అవసరమని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నర్సరీ నుండి యూకేజీ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల భాగస్వామ్యంతో 'ఫుడ్ ఫెస్టివల్' (ఫలహార ప్రదర్శన) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలిసి ఇళ్ల వద్ద సొంతంగా తయారు చేసుకువచ్చిన రకరకాల సంప్రదాయ పిండివంటలు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అందరూ కలసికట్టుగా విందులో పాల్గొని ఆ రుచులను ఆస్వాదించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆహారపు అలవాట్ల పట్ల చూపుతున్న శ్రద్ధను, పౌష్టికాహార ప్రాధాన్యతను సుబ్బారావు అభినందించారు.

**ఆరోగ్యమే విజయానికి పునాది....** పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. బలవర్ధకమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉండి, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నిత్యం ఉత్సాహంగా పాఠశాలకు హాజరవుతూ అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంటారని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన పూర్వీకుల ఆహారపు అలవాట్లను, నాటి ఆరోగ్య రహస్యాలను నేటి తరానికి అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తీసుకువచ్చిన వివిధ రకాల వంటకాలను రుచి చూసి, చిన్నారుల ఉత్సాహాన్ని, వారి ప్రేమను చూసి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- విద్యార్థినుల రక్షణ కోసం 'షి టీమ్స్' సేవలు:
- దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు...

**దుగ్గొండి, నేటిధాత్రి:** విద్యార్థినులు, మహిళల రక్షణ కోసం తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'షి టీమ్స్' సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దుగ్గొండి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం దుగ్గొండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెడ్ మాస్టర్ రామస్వామి అధ్యక్షతన నర్సంపేట షి టీమ్ ఎస్సై స్వాతి ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ రోజుల్లో వేధింపులకు గురవుతున్న మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడంలో షి టీమ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈవ్ టీజింగ్, వేధింపులు, ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థినులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే మార్గంలో కానీ, బస్సుల్లో కానీ ఆకతాయిల నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా వెంటనే 100 నంబరుకు ఫోన్ చేయాలని లేదా షి టీమ్ వాట్సాప్ నంబరుకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భాగంగా షి టీమ్ సిబ్బంది విద్యార్థినులకు సైబర్ నేరాలు,బాల్య వివాహాలు, నిరోధక చట్టాలపై సవివరంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వాడకంలో యువత, విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటించాలని, పరిచయం లేని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని షి టీమ్ సిబ్బంది హితవు పలికారు. పాఠశాల హెడ్‌మాస్టర్ రామస్వామి మాట్లాడుతూ.. ఇటువంటి అవగాహన సదస్సులు విద్యార్థినుల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని, ప్రతి ఒక్కరూ చట్టాలపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది తిరుపతి, మౌలాల్, నాగభవ్య, పాఠశాల అధ్యాపక బృందం,విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవి విరమణ సాధారణ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ని సింగరేణి ఏరియా వర్క్ షాపులో 40 సంవత్సరాలుగా సీనియర్ మోటార్ మెకానిక్ గా పనిచేసిన వీరమనేని కేశవరావు పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేశవరావుకు సింగరేణి కార్మికులు ఏఐటియుసి ఐఎన్ టియుసి టీబీజీకేఎస్ సంఘాల నాయకులు వర్క్ షాప్ సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి సాధారణ ఉద్యోగం చేస్తున్నప్పుడే బాధ్యతగా పనిచేయాలి అందరితో కలిసి మెలిసి ఉండడమే గొప్ప ఆనందం అని వారు అన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



- ప్రభుత్వ పాఠశాలల రక్షణ అందరి బాధ్యత - ఎంఈవో కాలేరు యాదగిరి..
- కేసముద్రం మండలంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సత్కారం..
- విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనీయం...

**కేసముద్రం, నేటిధాత్రి:** మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండలంలో ఉత్తమ సేవలందించిన తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ కోట కనకయ్య, ఇంటికన్నె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కున్సోతు హోమ్జీ, ఎస్జీటీలు ఎన్.రేవతి, కె.భాస్కర్, జి.మోహనకృష్ణలను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది మరియు సమాజంలో అత్యంత గౌరవప్రదమైన స్థానాన్ని కలిగి ఉందని, ఉపాధ్యాయుడు ఎల్లవేళలా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారని తెలిపారు. పాఠశాలలో బోధనతో పాటు విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడంలో గురువుల పాత్ర ఎనలేనిదని ప్రశంసిస్తూ, నేటి ఆధునిక సమాజంలో ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కేవలం ఉపాధ్యాయులపైనే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి ప్రోత్సహించాలని కోరుతూ, ఉపాధ్యాయులకు సంఘాల ద్వారా నిర్వహించే ఇలాంటి సన్మానాలు కేవలం అభినందనలతో సరిపోవని వారిపై బాధ్యతలను మరింత పెంచుతాయని అభిప్రాయపడ్డారు. అందుకున్న సత్కారాల స్ఫూర్తితో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో విధులు నిర్వహించి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చెప్పారు. ఉపాధ్యాయులు కేవలం సిలబస్ పూర్తి చేయడమే కాకుండా విద్యార్థులలో మానసిక మరియు శారీరక వికాసానికి తోడ్పడే కార్యకలాపాలు నిర్వహించాలని సూచిస్తూ, ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా నిలుస్తూ భావితరాలకు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులను మలుచుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఘనంగా సన్మానించిన లయన్స్ క్లబ్ నిర్వాహకుల సంకల్పాన్ని మరియు సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి ఉపాధ్యాయులను ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు, పాఠశాలల్లో మెరుగైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిస్తూ, మండలంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంలో ఉపాధ్యాయులు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, విద్యా వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచిస్తూ, ఉపాధ్యాయులు కేవలం ఉద్యోగ బాధ్యతగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. విద్యార్థులకు కఠినమైన పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే విధంగా నైపుణ్యాలను నేర్పించాలని తెలిపారు. మండల విద్యాశాఖ ఎప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమానికి, పాఠశాలల అభివృద్ధికి అండగా ఉంటుందని భరోసా ఇస్తూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కల్వల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండారు నరేందర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యర్నం శ్రీరాములు, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి తాళ్లపల్లి రాజు, కోశాధికారి మదిపెద్ది వెంకటేష్, పూర్వ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్, బోగోజు నాగేశ్వర చారి, పూర్వ కార్యదర్శులు పరంకుశం శ్రీహరి, చింత కర్ణాకర్, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ 6 గ్యారంటీలు నెరవేర్చాలని ధర్నా

- ఎం సి పి ఐ యు, పార్టీ, ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో




**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎం సిపిఐ యు పార్టీ-ఏఐసీటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించి తహసిల్దారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసిపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం చెందినదని రెండు సంవత్సరాల 10 నెలల కాలం అవుతున్నా వాటిని నెరవేర్చలేకపోయిందని ఆయన అన్నారు. తెలంగాణ సమాజం తీవ్ర ఆర్థిక ఆందోళనలో జీవించే పరిస్థితి నెలకొంది అని ప్రజల జీవన ప్రమాణాలను పెంచి కొనుగోలు శక్తి పెంచే విధంగా విద్య, వైద్య, ఉద్యోగం, ఉపాధి, కూడు, గూడు, గుడ్డ ఏ విధమైన సంక్షోభం లేని తెలంగాణను తీర్చిదిద్దాలని ఆయన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమును కోరారు. అంతేకాకుండా నిలువ నీడ లేక 60 గజాల ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు (గుడిసెలు) వేసుకున్న పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇస్తామని మీ ఎన్నికల హామీలను అమలు చేయకుండా పేద గుడిసేవాసులను ముప్పు తిప్పలు పెట్టుతున్న మీ పాలన వైఫల్యం కాదా అని ఆయన అన్నారు. ఇంతే కాకుండా6 గ్యారంటీల హామీలలో భాగంగా వృద్ధులు, వితంతు ఇతర వర్గాలకు నెలకు 2000 రూపాయల చొప్పున ఇస్తున్నటువంటి పెన్షన్లను నెలకు 4000 రూపాయలు చొప్పున ఇస్తామని ప్రకటించినరు. వీటితోపాటు వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 రూపాయలు ఇస్తామని హామీని తక్షణమే దసరా పండుగ కానుకగా పెంచి ఇవ్వాలని ఆయన అన్నారు. మహిళలకు నెలకు 2500 రూపాయల చొప్పున ఇస్తామన్న హామీని అమలు చేయాలని,వీరితో పాటు వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామన్న హామీని కూడా అమలు చేయాలని, కౌలు రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామన్న హామీని కూడా అమలు చేయాలని ఆయన అన్నారు. 60 గజాల ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకున్న వారికి ఇంటి పట్టా ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన అన్నారు. భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడి భూమిలేని పేద ప్రజలకు పంచాలని అదేవిధంగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసి నాణ్యమైన విద్య, ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల హామీని అమలు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి వచ్చేవరకు ప్రభుత్వం నెలకు 5000 రూపాయల చొప్పున ఇస్తామన్న హామీని అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు పోరాటాలను కొనసాగిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.వేల్పుల వెంకన్న, ఆంగోత్ లక్ష్మణ్, సింగిరెడ్డి కర్ణాకర్, గుగులోతు లక్ష్మణ్, బానోతు ఈసు, గుగులోతు రాజు, గూబ సమ్మయ్య, పందుల ఎల్లమ్మ, వల్లందాస్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం తల్లి బిడ్డకు ఆరోగ్యం




**నడికూడ, నేటిధాత్రి:** మండలం లోని వరికోల్ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు, పిల్లలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని స్థానికంగా దొరికే పండ్లు,ఆకుకూరలు, కూరగాయలు,చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ పోషకాహారం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగు పరచవచ్చని చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతాన్ని తప్పనిసరిగా అందించి వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లులు సహకరించాలని మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ విద్యకు నమోదు చేసుకోవాలని తల్లులకు సూచించారు. ఇందులో భాగంగా పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మురాల భుజంగరావు,ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరిత, రాధిక,ఏఎన్ఎం స్వప్న, ఆశా,కార్యకర్తలు రాయపర్తి సెక్టార్ లోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం

▸▸మందపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో అర్ధ వార్షిక మహాజన సభ...

▸▸చైర్ పర్సన్ తోకల శ్రీనివాస్ రెడ్డి...



**దుగ్గొండి, నేటిధాత్రి:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ రంగాభివృద్ధికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తామని మందపల్లి వ్యవసాయ సొసైటీ చైర్‌పర్సన్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం దుగ్గొండి మండలంలోని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సంఘం అర్ధ వార్షిక మహాజన సభ సమావేశం చైర్‌పర్సన్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతన్నలకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులను వేళకు అందిస్తూ సంఘాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా అందుతున్న వివిధ రకాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మహాజన సభలో సొసైటీ డైరెక్టర్లు అనుముల రాజిరెడ్డి,బోడ లింగమూర్తి,నూనవత్ జయరాం,బొగ్గుల దేవేందర్,ఉడుత ఓదెలు,పరుపాటి విజయ,పుప్పాల శ్రీనివాస్,గంజి నాగేశ్వర్,బానోతు వీరయ్య,నల్ల యాదవరెడ్డి,మెడిద రాజు,జన్ను లక్ష్మి, సొసైటీ ఇంచార్జీ ముఖ్య నిర్వహణ అధికారి ఆరెల్లి బుచ్చయ్య,సిబ్బంది రంగు వెంకటేశ్వర్లు గౌడ్,రాజు,పలువురు రైతులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలి

▸▸పూర్వ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కూతురు సత్తనారాయణ...





**పరకాల, నేటిధాత్రి:** విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవలోనూ చురుకుగా పాల్గొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విశ్రాంత అధ్యాపకులు,పూర్వ ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ కూతురు సత్తనారాయణ సూచించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నాట్ మీ బట్ యూ నేను కాదు నువ్వు అనేది ఎన్ఎస్ఎస్ ప్రధాన నినాదమని,స్వార్థానికి దూరంగా సమాజ సేవకు దగ్గరగా ఉండేలా జాతీయ సేవా పథకం విద్యార్థులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సామాజిక స్పృహ పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.తరగతి గదిలో విద్యను అభ్యసించడంతో పాటు సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత,మొక్కలు నాటడం,రక్తదానంపై అవగాహన,ఆరోగ్య కార్యక్రమాలు,బాలల విద్య,మహిళా సాధికారత,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు,సైబర్ నేరాలపై అవగాహన వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ ఏ.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజం మనపై ఎన్నో బాధ్యతలు ఉంచిందని అన్నారు.చదువుకున్నవారిగా సమాజానికి తిరిగి ఏదో ఒక రూపంలో సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి విద్యార్థి సేవా భావంతో ముందుకు సాగి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.చిన్న సేవ పెద్ద మార్పుకు నాందనే భావనతో విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రామకృష్ణ,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ అశోక్ అలీషాల,అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్య, కుమారుడిని అరెస్టు చేసిన అల్వాల్ పోలీసులు

▸▸మచ్చ బొల్లారం పెద్ద ఫార్మా రెడ్డి కాలనీలో ఘటన.. గొడ్డలి, రక్తపు మరకల దుస్తులు స్వాధీనం...




**అల్వాల్, నేటిధాత్రి:** మచ్చ బొల్లారం పెద్ద ఫార్మా రెడ్డి కాలనీలో షేర్ మార్కెట్ వ్యాపారి బొడ్డు శ్రీనివాస్ (51) హత్య కేసులో అతని భార్య,కుమారుడిని అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం కుటుంబంలో నెలకొన్న ఆర్థిక వివాదాల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.శ్రీనివాస్‌కు గత కొంతకాలంగా షేర్ మార్కెట్ లావాదేవీల్లో ఆర్థిక నష్టాలు రావడంతో కుటుంబంలో తరచూ వివాదాలు చోటుచేసుకునేవి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 27 రాత్రి కూడా ఆర్థిక విషయాలపై కుటుంబ సభ్యుల మధ్య వివాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం శ్రీనివాస్ నిద్రకు వెళ్లగా, సెప్టెంబర్ 28 తెల్లవారుజామున అతని భార్య బొడ్డు రామాదేవి (45), కుమారుడు బొడ్డు నిఖిల్ (24) బెడ్‌రూమ్‌లోకి వెళ్లి దాడి చేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. ఇంట్లో ఉన్న గొడ్డలితో దాడి చేయడంతో శ్రీనివాస్ మెడ, భుజం, వీపు భాగాల్లో తీవ్ర గాయాలై మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి తండ్రి బొడ్డు కృష్ణ (78) ఇచ్చిన ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో సేకరించిన ఆధారాల ఆధారంగా సెప్టెంబర్ 30న ఇన్‌స్పెక్టర్ ఎ. ప్రశాంత్ నేతృత్వంలోని పోలీసు బృందం రామాదేవి, నిఖిల్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితులు వెల్లడించిన సమాచారంతో హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న ఆయుధంతో పాటు రక్తపు మరకలు ఉన్న దుస్తులను గుర్తించి స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఫోరెన్సిక్, వైద్య, సాంకేతిక ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.

# బార్, రెస్టారెంట్ లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

▸▸అక్టోబర్ 12 వరకు దరఖాస్తుల స్వీకరణ 16న లాటరీ డ్రా:ఎక్సైజ్ సీఐ జయశ్రీ...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా రిటైల్ రెస్టారెంట్, బార్ (ఫారమ్-2బి) లైసెన్సుల జారీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ జయశ్రీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.అర్హత కలిగిన వ్యక్తులు లేదా వ్యాపార సంస్థలు రూ.1లక్ష డీడీ లేదా చలానా చెల్లించి ఈ దరఖాస్తు ప్రక్రియలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 28 నుంచి అక్టోబర్ 12 వరకు పనిదినాల్లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల మధ్య వరంగల్‌లోని ప్రావిన్షియల్ ఎక్సైజ్ ఆఫీస్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఎక్సైజ్ సీఐ స్పష్టం చేశారు. స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి అక్టోబర్ 16న పారదర్శకంగా లాటరీ డ్రా నిర్వహించి లైసెన్సులను కేటాయిస్తామని సీఐ వివరించారు. అర్హులైన వ్యాపారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఐ జయశ్రీ సూచించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

ప్రిన్సిపాల్‌కు ఎస్ఎఫ్ఐ వినతిపత్రం...



**పరకాల, నేటిధాత్రి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలను సందర్శించిన ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు.
కళాశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు బాత్రూమ్‌లు, క్రీడా మైదానం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించక పోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వర్షరాహుల్, అజయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఘనంగా 'మెగా స్వచ్ఛ భారత్



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం మెగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల మైదానం, పరిసర ప్రాంతాల్లో పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పునరుద్ఘాటించారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. రాంబాబు మాట్లాడుతూ.. యువతలో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతావరణంపై అవగాహన పెంపొందించే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతను ఒక అలవాటుగా మార్చుకోవాలని, తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎం. రాంబాబు, కళాశాల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సంధ్య, సీఓఈ కమలాకర్, డాక్టర్ రుద్రాణిలతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతుల మండల కమిటీ అధ్యక్షుడిగా బండారి రమేష్



**నర్సంపేట, నేటిధాత్రి:** ఆయిల్ పామ్ రైతుల నర్సంపేట మండల కమిటీ అధ్యక్షుడిగా బండారి రమేష్ ఎన్నికయ్యారు.స్థానిక రైతువేదిక భవనంలో బుధవారం ఆయిల్ పామ్ రైతుల సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నంద్యాల కృష్ణారెడ్డితో పాటు జిల్లా కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరైన ఈ సమావేశంలో నర్సంపేట మండల ఆయిల్ పామ్ రైతుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షుడిగా బండారి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తుమ్మ శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా పోతు శంకర్, మోతె గోదాదేవి, సహాయ కార్యదర్శిగా పోతు నవీన్, కోశాధికారిగా వడ్లకొండ రవికిరణ్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా గజ్జి వెంకటేశ్వర్లు, మందడపు అప్పారావు, చుండు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. రైతుల సంక్షేమం, ఆయిల్ పామ్ సాగులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పైబడి రైతులు పాల్గొన్నారు.

# నాగారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పంగ శ్రీహరి



**నాగారం, నేటిధాత్రి:** నాగారం ఐదవ డివిజన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పంగ శ్రీహరి నియమితులయ్యారు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు కావలి చంద్రయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా పంగ శ్రీహరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పని చేస్తానని పేర్కొన్నారు యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ పంగ హరిబాబు, భూమయ్య యాదవ్, కౌకుంట్ల జీవన్ రెడ్డి, గూడూరు అశోక్ గౌడ్ అనిల్ యాదవ్, చిన్నం రాజ్ సతీష్ గౌడ్, మామిడ్ల శేఖర్ యాదవ్, కృష్ణన్న గారి రవి, పంగ సంతోష్, మనీ, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# గురుకుల ఖాళీ సీట్లను భర్తీ చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలబాలికల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేసి అర్హులైన దళిత విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బొట్ల నరేష్, శనిగరపు రాజేంద్రప్రసాద్, బట్టు సాంబయ్య, కాడపక రాజేందర్ డిమాండ్ చేశారు. గత ఆగస్టు 15 నుంచి గురుకులాల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదకు ప్రజావాణిలో దరఖాస్తులు అందజేశామని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన విద్యార్థులకు ఖాళీ సీట్లలో అడ్మిషన్లు కల్పించాలని ఆదేశించినప్పటికీ, 45 రోజులు గడుస్తున్నా ప్రక్రియ పూర్తి కాలేదని ఆరోపించారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న సమయంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశాలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఖాళీ సీట్లు ఉన్నప్పటికీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకపోవడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఖాళీ సీట్లను భర్తీ చేసి దరఖాస్తు చేసుకున్న అర్హులైన దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వలన డ్యామేజ్ అయిన రోడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్....



**సూర్యాపేట, నేటిధాత్రి:** మున్సిపాలిటీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వలన డ్యామేజ్ అయిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అయన మున్సిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి తో కలిసి 14 వార్డు వినాయక నగర్, కృష్ణ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ లలో రోడ్లను తనిఖీ చేశారు. వినాయక నగర్ మెయిన్ రోడ్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వలన డ్యామేజ్ అయిన రోడ్లను పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. కృష్ణనగర్ కాలనీ పార్కును సందర్శించి పార్కు అభివృద్ధి గురించి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈ తో చర్చించారు. వార్డులో ఉన్న ఓపెన్ ప్లాట్లలో చెత్త పేరుకుపోయినందువలన వెంటనే అక్కడ చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని వర్షాకాలం దోమలు వలన అంటువ్యాధుల లు ప్రబలే అవకాశం ఉన్నందువలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల మీద నీళ్లు నిలువ ఉండకుండా చూడాలని, డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన చెత్తను క్లీన్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్, డి ఈ రమాదేవి, ఎస్సీ వెంకటేశ్వర్లు, ఏ ఇ అనిల్ వార్డ్ కౌన్సిలర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు

అదనపు కలెక్టర్ రవి....



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలం హుస్సేన్ పల్లె ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్ర మాన్ని పరిశీలించి అధికారులతో సమీక్షించారు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే ఉపేక్షిం చేది లేదని, అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రవి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీ-సర్వే పనుల ను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. గ్రామంలో వివిధ రకాల భూముల వివరా లను క్షుణ్ణంగా గుర్తించి, స్పష్టమైన హద్దులు నిర్ణ యించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

**కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ...** శాయంపేట మండలం గోవిందాపురం శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం, ఇతర వసతులు అందుతున్నాయా లేదా అని స్పెషల్ ఆఫీసర్ (ఎస్.ఓ) మాధవిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లోని వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి, విద్యా ర్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి.ఎస్. వెంకన్న, స్థానిక తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ చిమన్ నాయక్, సర్వేయర్లు, సంబంధిత గ్రామాల జీపీవోలు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.




**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ. వై. సతీష్ ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు... భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓరం సమ్మయ్య గారు,టీపీసీసీ ఎస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, టీపీసీసీ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దళిత రత్న, దబ్బేట రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట అనిల్, నాయకులు సుద్దపెల్లి రవి, పప్పుల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం లో పౌష్టికాహారం గురించి అవగాహన



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, తల్లిపాల ప్రాముఖ్యత, పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు మరియు స్థానికంగా లభించే పోషక పదార్థాలను ప్రతిరోజూ ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన పరిసరాలను పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ . అరుణ హాజరై పోషణ మాసం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లులు, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహుకరణ



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. మేరుగు కమలాకర్ యుఎస్.ఎ 50వ జన్మది నోత్సవాన్ని పురస్కరించు కుని ప్రాథమిక పాఠశాలలో 75 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల విద్యాధికారి భిక్షపతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్‌ను బహుకరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా సేవా కార్యక్రమా లు నిర్వహించడం అభినం దనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు చల్ల అశోక్ రెడ్డి, మేడిపల్లి సురేందర్, ప్రవీణ, ఉమా,స్వప్నరాణి, ప్రత్యూ షతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు

**▶▶రైతులకు సూచించిన కలెక్టర్ కుమార్ దీపక్....**



**మంచిర్యాల, నేటిధాత్రి:** వరి,పత్తి,మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.బుధవారం బెల్లంపల్లి మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళాలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు, సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి,మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ పరిస్థితులు,పంటలకు లభించే ధరలు,సాగు వ్యయం,నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని రైతులు అధిక లాభాలు వచ్చే పంటలను ఎంచుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్,పందిరి సాగు,పండ్ల తోటల వంటి ప్రత్యామ్నాయ పంటలపై రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం,డ్రిప్ ఇరిగేషన్, నానో యూరియా,నానో డీఏపీ వినియోగంతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలని అన్నారు. ఫర్టిలైజర్లు, మత్స్యశాఖ ఉత్పత్తులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా అందుతున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. లక్సెట్టిపేటలో ఏర్పాటు చేసిన విత్తన శుద్ధి కేంద్రం,మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని అధికారులను ఆదేశించారు.

**▶▶ఆరోగ్యకరమైన పంటలపై దృష్టి....** సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకుని ఆరోగ్యకరమైన,సహజసిద్ధమైన పంట ఉత్పత్తులను అందించేలా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ పథకాలు,రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించేలా రైతులు ముందుకు రావాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమంగా వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఆత్మ చైర్మన్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎర్రవరం సొసైటీ మహాజనసభ సంపూర్ణం..
# రైతుల సంక్షేమమే ధ్యేయం

**▶▶లాభాల బాటలో ఎర్రవరం సహకార సంఘం: మహాజన సభలో వెల్లడి...**

**▶▶రైతుల ముఖాముఖి: ముగిసిన ఎర్రవరం పిఏసిఎస్ మహాజనసభ...**

**▶▶ఎర్రవరం పిఏసిఎస్ బడ్జెట్కు మహాసభ ఆమోదం....**

**▶▶పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు...**



**కోదాడ, నేటిధాత్రి:** మండల పరిధిలోని యర్రవరం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు బుధవారం సంఘ మహా జనసభను పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆరు నెలల ఆదాయ, వ్యయ వివరాలను సీఈవో సభ్యులకు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంఘం రూ.30 లక్షల లాభాన్ని ఆర్జించిందని తెలిపారు. సంఘం లాభాల బాటలో ముందుకు సాగుతోందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ నల్లజాల శ్రీనివాస్ కోరారు. సంఘం ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న లాకర్ సౌకర్యాన్ని రైతులు, సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మరిన్ని సేవలు అందించేలా సంఘాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**దాతల పేర్లతో ధాన్యం గోదాం** బీక్యా తండాలోని ధాన్యం గోదాం అభివృద్ధికి గతంలో సహకరించిన దాతల పేర్లను ఏర్పాటు చేయనున్నట్లు చైర్మన్ నల్లజాల శ్రీనివాస్ మహాసభలో ప్రకటించారు. రైతులు, దాతలు అందిస్తున్న సహకారాన్ని గుర్తిస్తూ వారి సేవలను గౌరవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రవరం సర్పంచ్ రావుల భవాని వెంకటేశ్వర్లు, రామలక్ష్మీపురం సర్పంచ్ గంగిరెడ్డి తులశమ్మ కన్నారెడ్డి, బీక్యా తండా సర్పంచ్ బానోతు యూనిస్సీలాల్ సైదా సీతాబాయి, షేక్ మౌలాలి, ఉపాధ్యక్షుడు కొప్పుల సుభాష్ రెడ్డి, డైరెక్టర్లు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, మందాడి శ్రీను, బాదిన శ్రీను, బదేపు సుదర్శన్, సూరేపల్లి మంగమ్మ, అన్నెం రవీందర్ రెడ్డి, పాముల ఆశీర్వాదం, గజ్జి ఎలిశమ్మ, వాంకుడోత్ సైదులు, బానోతు నాన్‌రాజ్, గుగులోతు రవి మరియు రైతులు, గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి

**▶▶విద్యార్థుల చదువు,క్రమశిక్షణపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...**

**▶▶ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న...**



**నస్పూర్, నేటిధాత్రి:** విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వ్యక్తిత్వ వికాసానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని నస్పూర్ మండలం విద్యానగర్ లోని శ్రీకృష్ణవేణి హై అండ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బత్తిని దేవన్న అన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిని దేవన్న మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇంటి వద్ద పిల్లలకు మంచి వాతావరణం కల్పిస్తూ వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. సమయపాలన, క్రమశిక్షణ,మంచి అలవాట్లను చిన్ననాటి నుంచే పెంపొందించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల మొదటి,రెండో ప్రగతి పరీక్షల ఫలితాలు,విద్యా ప్రగతి, అభ్యసన స్థాయిపై తల్లిదండ్రులతో చర్చించారు. పిల్లల చదువులో పురోగతిని తెలుసుకునేందుకు విద్యార్థుల దినచర్య పుస్తకాలను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. ఉపాధ్యాయులు అందులో నమోదు చేసే సూచనలు,ఇంటిపనులు,ఇతర ముఖ్యమైన సమాచారాన్ని గమనించాలని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతి,వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తు అభివృద్ధికి తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల పరస్పర సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఇరువర్గాలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతికి సంబంధించి తల్లిదండ్రుల నుంచి విలువైన సూచనలు,అభిప్రాయాలను స్వీకరించారు. తల్లిదండ్రుల సహకారం--ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం--విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా సమావేశం విజయవంతంగా ముగిసింది.

## తీవ్రమైన శ్వాస సమస్య ఉన్న మహిళకు యశోద వైద్యుల సురక్షిత ప్రసవం.

**తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్‌పేట్ యశోద ఆస్పత్రి మల్టీ-స్పెషాలిటీ బృందం**



**కోదాడ, నేటిధాత్రి:** తీవ్రమైన ఊపిరితిత్తుల వైఫల్యం, పోలియో, కైఫోస్కోలియోసిస్ మరియు పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న ఓ 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సురక్షితంగా ప్రసవం పూర్తి చేశారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు మాట్లాడారు. గర్భధారణ చివరి దశలో తీవ్ర శ్వాస సమస్య ఏర్పడటంతో 34 వారాల 4 రోజుల గర్భంతో ఉన్న సదరు మహిళ ఆస్పత్రిలో చేరారు. కన్సల్టెంట్ అబ్‌స్టెట్రీషియన్ ఌ గైనకాలజిస్ట్ డా. ఎం.వి. జ్యోత్స్న, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. యుగంధర్ భట్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. డి. వెంకట్ రెడ్డి, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డా. పి.ఎస్. రామకృష్ణప్రియా సమన్వయంతో ఈ వైద్య చికిత్సను విజయవంతం చేశారు. గర్భధారణ సమయంలో ఊపిరితిత్తులు, గుండెపై తీవ్ర ఒత్తిడి పడుతుందని, ఈమెకు టైప్-×× రెస్పిరేటరీ ఫెయిల్యూర్, మోడరేట్ పల్మనరీ హైపర్‌టెన్షన్ కూడా ఉండటంతో పరిస్థితి అత్యంత విషమంగా మారిందన్నారు. ఈ క్రమంలో రీజినల్ అనస్థీషియాతో ఎలక్టివ్ సిజేరియన్ నిర్వహించి, 2.2 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన మగ శిశువుకు జన్మనిచ్చినట్లు తెలిపారు. అనంతరం తల్లికి మెరుగైన వైద్యం అందించి సురక్షితంగా డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు.

## సత్తా చాటిన మొగుళ్లపల్లి జెడ్పీహెచ్ఎస్ క్రీడాకారులు జిల్లా స్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మెరుగు సంజయ్....**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29 తేదీలలో జరిగిన ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. పాఠశాల పీడీ గుండెల్లి రాజయ్య ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, కోకో విభాగాల్లో దాదాపు 40 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వారిలో వాలీబాల్ అండర్-14 బాలుర జట్టు అద్భుత ప్రతిభ కనబరచి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సొంతం చేసుకుంది. అలాగే అండర్-17 వాలీబాల్ బాలుర విభాగంలో తుది పోరు వరకు వెళ్లి ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్స్ పొందారు. విజయం సాధించిన క్రీడాకారులను అభినందించేందుకు సోమవారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. క్రీడల వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, చదువులో కూడా రాణించడానికి క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులను ఇంత గొప్పగా తీర్చిదిద్దుతున్న పీడీ రాజయ్య కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

**రాష్ట్ర స్థాయికి మొగుళ్లపల్లి విద్యార్థి:**



ఇదిలా ఉండగా ఈనెల 22న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలలో జెడ్పీహెచ్ఎస్ మొగుళ్లపల్లి పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు మెరుగు సంజయ్, దానవీర విగ్నేష్ లు అద్భుత ప్రదర్శనతో ఎంపికయ్యారు. వీరిలో మెరుగు సంజయ్ అక్టోబర్ 2 నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జూనియర్ విభాగంలో జిల్లా జట్టు తరఫున పాల్గొననున్నాడు. అతనికి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.వెంకన్న, జి.అనిల్ కుమార్, ఏవీఎల్ కళ్యాణి, బి.కుమారస్వామి, కే.ప్రవీణ్, ఎం.రాజు, పి.లలిత, డి.పద్మ, వై.శ్రీకళ, అటెండర్ మజార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ దశరథ్ ఎం.ఎస్ కు అరుదైన గౌరవం

**▶▶ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా నియామకం.. అభినందనల వెల్లువ**



**కోదాడ, నేటిధాత్రి:** ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, సీనియర్ సర్జన్, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథ్ (ఎం.ఎస్) కు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు రెడ్‌క్రాస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకంపై జిల్లా వ్యాప్తంగా వైద్యులు, రెడ్‌క్రాస్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ దశరథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో సీనియర్ సర్జన్‌గా విశేష అనుభవం ఉన్న డాక్టర్ దశరథ్.. ప్రభుత్వ వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. కోదాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోగులకు మెరుగైన వైద్య సేవల అందించడంలో కీలకంగా పనిచేస్తున్నారు. కరోనా విపత్కర సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలు అందించారు. నిరుపేదలకు ఉచిత వైద్యం, రక్తదాన శిబిరాలు, అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణలో ఆయన సేవలు ప్రశంసలు అందుకున్నాయి. ఇదే సమయంలో కోదాడకు చెందిన సామాజిక కార్యకర్త కొమరగిరికి కూడా రెడ్‌క్రాస్ డైరెక్టర్ పదవి లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ దశరథ్ ఎంఎస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రెడ్‌క్రాస్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తానని పేర్కొన్నారు.



**▶▶కొమరగిరికి రెడ్‌క్రాస్ డైరెక్టర్‌గా బాధ్యతలు....** కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొమరగిరికి కూడా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్‌గా నియామకం లభించింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన సేవలను గుర్తించిన రెడ్‌క్రాస్ సొసైటీ ఈ బాధ్యతలను అప్పగించింది. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో కొమరగిరి విశేషంగా సేవలందిస్తున్నారు. ఆయనకు డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

## బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి - డాక్టర్ నవత

**▶▶కొరికి శాల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు - హాస్టల్, వంటగదిని పరిశీలించిన వైద్యాధికారి..**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** పాఠశాల విద్యార్థులు ముఖ్యంగా బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మొగుళ్లపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ నవత సూచించారు. మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కొరిక్షాల ౦+మీా మరియు ఖ+దీఏ పాఠశాలల్లో ఆమె ఆధ్వర్యంలో సమగ్ర తనిఖీ మరియు వైద్య అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. బాలికలకు రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతపై ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం రెండు పాఠశాలల హాస్టళ్లు, వంటగదులు, విద్యార్థులకు పెడుతున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషకాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలం

**మెట్టుపల్లి అంగన్వాడీలో ఘనంగా పోషణ్ మహా కార్యక్రమం**



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంతో అవసరమని, గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు ఆహారంలో చేర్చుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ అరుణాదేవి పిలుపునిచ్చారు. మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మోట్లపల్లి సెక్టార్ పరిధిలోని 21 అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో 9వ పోషణ్ మహా – "మన అంగన్వాడీ మన బాధ్యత" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ గ్రేడ్-1 అరుణాదేవి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు ఉన్న మొదటి 1000 రోజులు బంగారు రోజులని, ఈ సమయంలో తీసుకునే ఆహారం తల్లి, బిడ్డ ఇద్దరి భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. కేవలం అన్నం మాత్రమే కాకుండా జొన్నలు, రాగులు, సజ్జలు లాంటి చిరుధాన్యాలు, కందిపప్పు, పెసరపప్పులో అధిక ప్రోటీన్లు ఉంటాయని, రోజూ ఆకుకూరలు, గుడ్లు, పాలు, చేపలు తీసుకోవడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం రాదని వివరించారు. పిల్లలకు బిస్కెట్లు, చిప్స్ లాంటి జంక్ ఫుడ్ అలవాటు చేయవద్దని, సెల్ ఫోన్ చూపిస్తూ అన్నం తినిపించడం ప్రమాదకరమని, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ వైద్యులు, స్థానిక పాఠశాల హెడ్మాస్టర్, ఆశా వర్కర్లు, 21 కేంద్రాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్ పాషా



**టిపిసిసి కల్వకుంట్ల సుజిత్ రావు నేతృత్వంలో పాషా కు కీలక బాధ్యతలు**

**మెట్‌పల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ముస్లిం నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకోగా పాషా కు నియామక ఉత్తర్వులు అందజేశారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే పాషా జిల్లా స్థాయి పదవిని కైవసం చేసుకోవడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు స్థాయి నుంచి తనను గమనించి జిల్లా స్థాయిలో ఈ గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కష్టపడతానని, కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో తార స్థాయికి చేరవేర్చడమే తన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పాషా స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల ఫిషర్మన్ అధ్యక్షుడు రోద్ద రాజు,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, పాత దాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,కల్లెడ గంగాధర్,ఏలేటి వినోద్ రెడ్డి,బైండ్ల శ్రీకాంత్,గూడ సోల్లు ముత్యం రెడ్డి,గోపిడి నరేష్,కళ్ళెం శ్రీను,ఎట్టం మల్లేష్,సమీర్ సర్కార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తేవాలి




**▶▶అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీల ప్రారంభోత్సవంలో మేయర్ దర్ని మధుకర్...**

**▶▶పట్టుదల,క్రమశిక్షణతో సాధన చేయాలి...**

**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ మంచిర్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన అథ్లెటిక్స్ సెలక్షన్ పోటీలను డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరచడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడు పట్టుదల,క్రమశిక్షణతో సాధన చేసి క్రీడల్లో రాణించాలని సూచించారు. మండల,జోనల్ స్థాయి నుంచి జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగి మంచిర్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన వేదిక కల్పిస్తున్న జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులు,క్రీడా ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిందం సత్యవతి శ్రీనివాస్,నమ్మయ్య,షేర్ శ్రీలక్ష్మి పవన్,క్రీడా ఉపాధ్యాయులు, పోటీల నిర్వాహకులు, విద్యార్థులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**

**మంచిర్యాల, నేటిధాత్రి:** మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్ లో పోషణ మాసం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సి డి పి ఓ విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతి లతో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.





# కొడంగల్ అభివృద్ధికి తిరుపతిరెడ్డి కృషి

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888




- పలు సేవాకార్యక్రమాల నిర్వహణ
- స్కూలు భవనాలకు సొంత స్థలం వితరణ
- అంగన్ వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- చట్టం పట్ల గౌరవాన్ని చాటుకున్న నేత
- రేవంత్ రాజకీయ ఎదుగుదలకు వెన్నంటి మద్దతు
- కుటుంబంలో ఒకరిగా ప్రజలకు అందుబాటులో
- నియోజవర్గంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ
- 225 ఎకరాల్లో విద్యాసంస్థల సముదాయం నిర్మాణం
- కొడంగల్‌లో 430 పడకల అత్యాధునిక ఆసుపత్రి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు
- రూ.110 కోట్లతో 'పేదల తిరుపతి' అభివృద్ధి
- మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

### నిర్దిష్ట సేవా కార్యక్రమాలు (కమ్యూనిటీ సర్వీస్)

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వ్యక్తిగతంగా కూడా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకు కొడంగల్‌లో ఒక కేంద్రీకృత వంటశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చూస్తున్నారు. కొడంగల్ ప్రాంత ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించడానికి బస్ డిపో ఏర్పాటు కోసంవీరు సొంతంగా స్థలాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వానికి బహుకరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను అమెజాన్ వంటి గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విక్రయించే మార్కెటింగ్ పనులను మరియు మహిళలకు ఉచితంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ఉండి విజయవంతం చేస్తున్నారు. నియోజకవర్గంలోని పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు సాయంగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు చేరేలా తిరుపతి రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

### శ్రీ మహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం

కొడంగల్‌లో వెలసిన ఈ ప్రాచీన ఆలయాన్ని 'పేదల తిరుపతి' గా పిలుస్తారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి కూడా భక్తులు ఈ ఆల యాన్ని దర్శించుకుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆలయాన్ని దక్షిణ భారతదేశంలోనే ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ. 110 కోట్లు మంజూరు చేశారు. దాదాపు 5.63 ఎకరాల విస్తీర్ణంలో తిరుమల శ్రీవారి ఆలయ శైలిని ప్రతిబింబించేలా కృష్ణశిలలు (నల్లరాళ్లు) మరియు అద్భుతమైన రాజగోపురాలతో ఈ ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం అత్యాధునిక పుష్కరిణి, కళ్యాణకట్ట, నిత్య అన్నదాన సత్రం మరియు విశాలమైన ప్రాకారాలను నిర్మిస్తున్నారు.

### మక్తల్-నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం

ఎత్తైన ప్రాంతంలో ఉండటం వల్ల కొడంగల్ నియోజకవర్గానికి గతంలో సాగునీటి వనరులు లేవు. ఈ కరువు ప్రాంతాన్ని పచ్చగా మార్చేందుకు కృష్ణా నది నీటిని ఇక్కడి పొలాలకు తరలించే లా ఈ భారీ ప్రాజెక్టును చేపట్టారు. కృష్ణా నది నీటిని లిఫ్ట్ చేయడం ద్వారా నారాయణపేట్, కొడంగల్ పరిధిలోని వేలాది ఎకరాల ఎండిపోయిన భూములకు సాగునీరు మరియు స్థానిక ప్రజలకు తాగునీరు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మెఘా ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఉట్కూరు వద్ద రెండు 35 మెగావాట్ల పంపులు, పేరాపల్ల వద్ద రెండు 30 మెగావాట్ల భారీ వర్టికల్ ఫ్రాన్సిస్ టర్బైన్ పంపులను ఏర్పాటు చేసి నీటిని పైకి ఎత్తిపోస్తున్నారు. ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు. మొదటి విడత పనులను డిసెంబర్ 2027 నాటికి, పూర్తి ప్రాజెక్టును అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే కొడంగల్ ఒకవైపు ఆధ్యాత్మికంగా ("గుడి"), మరోవైపు ఆర్థికంగా కొడంగల్ నియోజకవర్గాన్ని ఒక పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో మరియు అనుముల తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో భారీ ప్రణాళికలు అమలవుతున్నాయి. గతంలో కేవలం వ్యవసాయంపైనే ఆధారపడిన ఈ వెనుకబడిన ప్రాంతంలో యువతకు, మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఇక్కడ సరికొత్త పారిశ్రామిక విప్లవానికి పునాది పడింది.

### మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్

తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల్లో దాదాపు 850 ఎకరాల విస్తీర్ణంలో ఒక భారీ మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తోంది. ఈ పార్కులో అంతర్గత రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా మరియు వ్యర్థాల శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రాథమికంగా రూ. 210 కోట్లు కేటాయించింది. ఈ ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా దాదాపు 8,300 మందికి ప్రత్యక్షంగా, మరో 2,800 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. స్థానిక గ్రామాల యువతకే ఇందులో ప్రాధాన్యత ఇస్తారు. ఇది కేవలం ఏదో ఒక రంగానికి పరిమితం కాకుండా, కాలుష్య రహిత మరియు విభిన్న తయారీ రంగాలకు వేదిక కానుంది. ఆటోమొబైల్ విడిభాగాల తయారీ యూనిట్లు, స్టీల్ రోలింగ్ మిల్స్ ఏర్పాటు కానున్నాయి. స్థానిక రైతుల నుంచి పాలు, పంట ఉత్పత్తులను సేకరించి ప్రాసెస్ చేసే డైరీ ప్లాంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రాబోతున్నాయి. సిరామిక్స్, గ్లాస్ తయారీ, ఏఏసీ (ఏఏసీ) ఇటుకల తయారీ, టెక్స్‌టైల్స్ (దుస్తుల పరిశ్రమ) మరియు లీడ్-యాసిడ్ బ్యాటరీల తయారీ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి. నిర్దేశితనిబంధనల ప్రకారం పర్యావరణానికి ఇబ్బంది లేని కొన్ని ఫార్మా యూనిట్లకు కూడా ఇక్కడ అనుమతులు ఇస్తున్నారు. కొడంగల్ పరిసర ప్రాంతాల్లో లభించే సున్నపురాయి నిల్వలను ఆధారంగా చేసుకుని, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పించేందుకు ఇక్కడ ఒక భారీ సిమెంట్ పరిశ్రమను నెలకొల్పేందుకు పనులు ప్రారంభమయ్యాయి. దేశంలోని ప్రముఖ పారిశ్రామిక గ్రూపులు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి.

### రవాణా మరియు కనెక్టివిటీ ఊతం

పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా కొడంగల్ ప్రాంతాన్ని మార్చేందుకు మౌలిక సదుపాయాల ను వేగంగా అభివృద్ధి చేస్తున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి కొడంగల్ పారిశ్రామిక ప్రాంతానికి నేరుగా కనెక్ట్ అయ్యేలా ఒక భారీ రహదారిని నిర్మిస్తున్నారు. వికారాబాద్ - కృష్ణ రైల్వే లైన్ పనులను వేగవంతం చేశారు. దీనివల్ల పరిశ్రమల ముడిసరుకు, ఉత్పత్తులరవాణా మరింత సులువవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పేర్కొన్నట్లు, ఈ భారీ పారిశ్రామిక మరియు రవాణా కారిడార్ల విస్తరణ ద్వారా కొడంగల్‌ను భవిష్యత్తులో "తెలంగాణ నోయిడా" తరహాలో ఒక మోడల్ ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాలు

అనుముల తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలను పర్యవేక్షించడమేకాకుండా, వ్యక్తిగత మరియు సామాజిక స్థాయిలో ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలను చేపట్టారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో అత్యంత అవసరమైన ప్రభుత్వ బస్ డిపో ఏర్పాటు కోసం మరియు స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల భవనాల నిర్మాణం కోసం తమ కుటుంబానికి చెందిన విలువైన సొంత స్థలాలను విరాళంగా ఇచ్చారు. నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలు, రోగాల బారిన పడి వైద్యం చేయించుకోలేని వారికి మరియు నిరుపేద ఆడపిల్లల వివాహాలకు తమ సొంత నిధుల నుండి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. కొడంగల్‌లోని వారి నివాసానికి నిత్యం వందలాది మంది ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తమ సమస్యలనుచెప్పుకోవడానికి వస్తుంటారు. అక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతిరోజూ ఉచిత అన్నదాన వసతిని తిరుపతి రెడ్డి స్వయంగా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించే స్థానిక అంగన్‌వాడీ టీచర్లకు పనులను సులభతరం చేసేందుకు, తమ సొంత ఖర్చులతో స్మార్ట్ ఫోన్లను కొనుగోలు చేసి పంపిణీ చేశారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా, వారు తయారు చేసిన చేతివఅత్తుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో మరియు మహిళా సంఘాల భవనాలకు అవసరమైన సౌకర్యాలను సమకూర్చడంలో చొరవ చూపుతున్నారు. వెనుకబడిన గ్రామాల్లోని ప్రజల కోసం హైదరాబాద్‌లోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులతో కలిసి ఉచిత మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా మందులను కూడా పంపిణీ చేస్తున్నారు.

### నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలవృద్ధి

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల వారీగా మౌలిక వసతుల కల్పన మరియు అక్కడ రాబోతున్న కల్యాణ వేదికల ( నిర్మాణ పనులను అనుముల తిరుపతి రెడ్డి నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు తమ కుటుంబ శుభకార్యాలను (పెళ్లిళ్లు, ఇతర వేడుకలు) భారీ ఖర్చులతో ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లకు వెళ్లకుండా, స్థానికంగానే తక్కువ ఖర్చుతో లేదా ఉచితంగా జరుపుకునేలా ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించింది. ప్రతి మండలం మరియు ప్రధాన గ్రామంలో ఒక ఆధునిక కమ్యూనిటీ హాల్/కల్యాణ వేదికను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. కొడంగల్‌లో పునర్నిర్మాణం అవుతున్న శ్రీ మహాలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో కూడిన భారీ కేంద్ర కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఇతర వెనుకబడిన కులాల) ప్రజలు తమ సమావేశాలు, సాంస్కఅతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి గానూ గ్రామాల్లో ప్రత్యేక కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీనివల్ల గ్రామీణ ఉత్సవాలకు సొంత వేదికలు లభిస్తాయి.

### గ్రామాలవారీగా అభివృద్ధిపనులు

మండలాల వారీగా ఉన్న వెనుకబడిన గ్రామాలను, గిరిజన తండాలను అభివఅద్ధి పథంలోకి తీ సుకెళ్లడానికి ప్రభుత్వం పనులను వేగవంతం చేసింది. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామానికిమరియు గిరిజన తండాకు రోడ్డు వసతి కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు అంతర్గత సీసీ రోడ్లు మరియు ప్రధాన గ్రామాలను కలిపే బీటీ రోడ్ల పనులను తిరుపతి రెడ్డిస్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ మున్సిపల్ కేంద్రం పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవనం మరియు నూతన సాంఘిక సంక్షేమ నివాస పాఠశాల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. హకీంపేట్ పరిధిలో నిర్మిస్తున్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్", నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు మరియు 430 పడకల ఆసుపత్రి పనులకు సంబంధించి.. పరిసర గ్రామాల్లో నీటి నిల్వలు మరియు డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చె రువులను, వాగులను మినీ చెక్ డ్యామ్‌లుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. దీని వల్ల నారాయణపేట్-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని గ్రామాల్లోని స్థానిక చెరువులకు నింపి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచేలా పనులు చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి పల్లెకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూస్తూనే, గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికిఎప్పటికప్పుడు స్థానిక అధికారులతో సమీక్షలు జరుపుతున్నారు. ఈ విధంగా, కొడంగల్‌లోని పల్లెలను మౌలిక వసతులతో (రోడ్లు, నీరు, విద్యుత్) పాటు సామాజిక వేదికల (కల్యాణ మండపాలు) పరంగా కూడా స్వయంసమఅద్ధిగా మార్చడానికి నిరంతర కఅషి జరుగుతోంది.

### చట్టానికి తలవంచే తత్వం

అనుముల తిరుపతి రెడ్డికి సంబంధించిన హైడ్రా నోటీసుల ఉదంతం, చట్టం పట్ల ఆయనకున్న గౌరవాన్ని మరియు చట్టాలకు లోబడి ఉండే ఆయన నిబద్ధత గల వ్యక్తిత్వాన్ని స్పష్టంగా నిరూపించింది. హైదరాబాద్‌లో చెరువులు, నాలాల పరిరక్షణ మరియు ఆక్రమణల తొలగింపు కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' సంస్థ, మాదాపూర్‌లోని అమర్ సొసైటీలో ఉన్న అనుముల తిరుపతి రెడ్డి నివాసానికి (అది బఫర్ జోన్/ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందనే అనుమానంతో) వివరణ ఇవ్వాల్సిందిగా నోటీసులు జారీ చేసింది. తన స్వంత తమ్ముడు రాష్ట్ర ముఖ్యమంత్రి (రేవంత్ రెడ్డి) అయినప్పటికీ, తిరుపతి రెడ్డి ఎలాంటి రాజకీయ ప్రభావాన్ని గానీ, ఒత్తిడిని గానీ ఉపయోగించలేదు. నోటీసులు రాగానే ఆయన చట్టబద్ధంగా స్పందిస్తూ, అధికారుల వి చారణకు పూర్తిగా సహకరించారు. ఈ ఉదంతంపై ఆయన బహిరంగంగా స్పందిస్తూ... "చట్టం అందరికీ ఒకటే. చట్టానికి ఎవరూ చుట్టాలు కారు. ఒకవేళ నా ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా (ఎఫ్టీఎల్ లేదా బఫర్ జోన్‌లో) ఉందని అధికారుల విచారణలో తేలితే, ఆ ఇంటిని కూల్చివేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. దానికి నేనే స్వయంగా సహకరిస్తాను" అని ప్రకటించారు. తాను ఆ నివాసాన్ని/స్థలాన్ని ఈనాటిది కాదని, గత ప్రభుత్వ హయాంలో అంటే 2015 లోనే అన్నిరకాల ప్రభుత్వ అనుమతులు, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేశానని ఆయన స్పష్టం చేశారు. ఆ పత్రాలన్నింటినీ అధికారుల ముందు ఉంచి తన నిజాయితీని నిరూపించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో స్పందిస్తూ... "అక్రమ కట్టడాల విషయంలో నా సొంత తమ్ముడైనా, అన్నయినా సరే చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని ప్రకటించారు. ముఖ్యమంత్రి సోదరుడిగా ఉండి కూడా చట్టాన్ని గౌరవించి, విచారణ కు అంగీకరించిన తిరుపతి రెడ్డి తీరును ఆ సమయంలో పలువురు కొనియాడారు.

### కుటుంబ వ్యాపారాలకు మద్దతు

అనుముల తిరుపతి రెడ్డి కి సంబంధించిన కుటుంబ వ్యాపారాలను నిర్వహిస్తూ, మొదటి నుండి రాజకీయ పదవుల వెనుక పడకుండా, రియల్ ఎస్టేట్ మరియు ఇతర వ్యాపార రంగాలలో ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా రాణించారు. తన స్వయంకృషితో వ్యాపారాలను విస్తరించుకున్నారు. రేవంత్ రెడ్డి విద్యార్థి దశ నుండి నేటి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగే క్రమంలో ఎదుర్కొన్న అనేక రాజకీయ ఒడిదొడుకులు, సవాళ్లలో తిరుపతి రెడ్డి ఆయనకు నమ్మకమైన ఆర్థిక, మానసికమద్దతుగా నిలిచారు. తన సొంత తమ్ముడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయినప్పటికీ, తిరుపతి రెడ్డి ఎలాంటి ప్రభుత్వ పదవులను గానీ, ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ సీట్లను గానీ ఆశించలేదు. తెర వెనుక ఉంటూ కేవలం రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు, కాంగ్రెస్ పార్టీ విజయానికి అండగా నిలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం, సమన్వయం మరియు వ్యూహాల అమలును తిరుపతి రెడ్డి స్వయంగా పర్యవేక్షించి, రేవంత్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడంలో కీలక పాత్ర పోషించారు. రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్త రాజకీయాల్లో, పార్టీ వ్యవహారాల్లో పూర్తి సమయం కేటాయించేలా.. తిరుపతి రెడ్డి తమ కుటుంబ వ్యవహారాలను, నియోజకవర్గ బాధ్యతలను తన భుజాలపై వేసుకుని నడిపిస్తున్నారు. ఈ విధంగా వ్యాపారవేత్తగా తన బాధ్యతలను నిర్వహిస్తూనే, అటు కుటుంబానికి, ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తిరుపతి రెడ్డి ఒక బలమైన పునాదిలా నిలుస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

### రాజకీయ వ్యవహారాలు

ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్‌లో పనుల వేగవంతానికి తిరుపతి రెడ్డి నిరంతరం సమీక్షలు జరుపుతున్నారు. నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు మంజూరైన దాదాపు రూ. 40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు తిరుపతి రెడ్డి స్వయంగా శంకుస్థాపనలు చేసి, క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తయ్యేలా చూస్తున్నారు. సీఎం నియోజకవర్గంలో అధికారిక పనులు లేదా సంక్షేమ కార్యక్రమాల అమలులో లోపాలు లేకుండా, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొడంగల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికిఆయన చురుగ్గా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలోని పాత, కొత్త కాంగ్రెస్ శ్రేణుల మధ్య సమన్వయం కుదురుస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల దిశగా పార్టీని బలోపేతం చేస్తున్నారు. లగచర్ల లేదా ఇతర స్థానిక భూసేకరణ మరియు అభివృద్ధి సమస్యలపై ప్రతిపక్షాలు (బీఆర్ఎస్) చేస్తున్న విమర్శలను క్షేత్రస్థాయిలో తిప్పికొడుతూ, సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకె ళ్తున్నారు. రాజకీయ వర్గాల్లో తిరుపతి రెడ్డి పాత్రపై వచ్చిన కొన్ని చర్చలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా స్వస్తి పలికారు. తానే స్వయంగా నియోజకవర్గ బాధ్యతలను చూసుకోవాలని తన సోదరుడికి (తిరుపతి రెడ్డికి) అప్పగించానని, తాను అందుబాటులో లేని సమయంలో ప్రజా సమస్యలను ఆలకించేందుకు తిరుపతి రెడ్డికి పూర్తి హక్కులు ఉన్నాయని సీఎం బహిరంగంగానే స్పష్టత ఇచ్చారు. దీనివల్ల కొడంగల్ రాజకీయాల్లో తిరుపతి రెడ్డి స్థానం మరింత సుస్థిరమైంది. తెలంగాణలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 22ఎ (ప్రభుత్వ/నిషేధిత జాబితా) భూముల సమస్యలపై మరియు స్థానిక రైతుల భూసమస్యల పరిష్కారానికి సంబంధించి కూడా తిరుపతి రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు. మొత్తంగా చూస్తే, ప్రస్తుత రాజకీయ పరిణామాల ప్రకారం అనుముల తిరుపతి రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఒక బలమైన రాజకీయ మరియు పరిపాలనా వారధిగా వ్యవహరిస్తూ, రాబోయేస్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అవసరమైన వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999